చెట్ల పొదల్లో మూడు నెలల చిన్నారి లభ్యం

ఉప్పల్ భగాయత్ లేఔట్‌లో చెట్ల పొదల్లో లభించిన మూడు నెలల చిన్నారి దృశ్యం

ఉప్పల్, మార్చి 25 ప్రభాతవార్త : ఏ తల్లి కన్న బిడ్డనో... ఓ చిన్నారి మూడు నెలలు నిండక ముందే రోడ్డు పాలైంది. ఆ తల్లికి ఈ చిన్నారి ఎంత భారం అయిందో.. లేక ఆడ పిల్లగా పుట్టడమే శాపమైందో.. ఏ పాపం, పుణ్యం తెలియని చిన్నారి అనాథ అయింది. వివరాలు ఇలా ఉన్నాయి. ఉప్పల్ భగాయత్‌లోని హెచ్ఎండీఏ లే అవుట్‌నుంచి ఉప్పల్ హిల్స్‌కి పోయే మార్గంలో రోడ్డుపై చిన్నారి కేకలు పెడుతుంటే వాహనదారులు చూసి అక్కున చేర్చుకున్నారు. ఉప్పల్ పోలీసులతో పాటు 108కు సమాచారం ఇచ్చారు. పోలీసులు చిన్నారిని మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారులకు అప్పగించారు. శిశువును కావాలనే ఎవరైనా వదిలేసి ఉంటారని పోలీసులు భావిస్తున్నారు.

హోలీ

ఉరిమే ఉత్సాహం..రంగు పడే..మది మురిసే

హైదరాబాద్, మార్చి 25 ప్రభాతవార్త

నగరంలో హోలీ ఉత్సవాలు మురిపెంగా సాగాయి. రంగుల హరివిల్లులు..కేరింతల నడుమ హోలీకేళి కొనసాగింది. సోమవారం వేడుకలు ధూంధాంగా జరిగాయి. క్లబ్‌లు, కన్వెన్షన్ సెంటర్లు, హోటళ్లు, రిసార్టులు, ఫంక్షన్ హాళ్లలో రంగులు సందడి కనిపించింది. సెలబ్రిటీ డీజేలు, పలువురు సినీ తారలు వేడుకల్లో భాగస్వామ్యం అయ్యారు. కాలనీలు, బస్తీలలో అనేక ప్రాంతాలలో హోలీ ఫుల్ జోష్‌లో ఆడారు.ఒకరిపై ఒకరు రంగులు చల్లుకొని సంబురాల్లో మునిగితేలారు. యువత, చిన్నాపెద్దా కేరింతలు కొట్టారు. అందరూ రంగుల్లో మునిగితేలారు. ఆనందోత్సవాల మధ్య హోలీ వేడుకలను జరుపుకున్నారు.

హైదరాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి గడ్డం శ్రీనివాస్ యాదవ్

హైదరాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థిగడ్డం శ్రీనివాస్‌యాదవ్

గోషామహల్,మార్చి 25ప్రభాతవార్త: పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థిగా గడ్డంశ్రీనివాస్‌యాదవ్‌ను ఈపార్టీ అధినేత కెసిఆర్ ఎంపిక చేశారు.హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంస్థానానికి గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్‌గడ్డం శ్రీనివాస్‌యాదవ్‌ను అభ్యర్థిగా ప్రకటించారు.ఈమేరకు గతఅసెంబ్లీ ఎన్నికల్లో గడ్డం శ్రీనివాస్‌యాదవ్ గోషామహల్ నియోజకవర్గం బిఆర్ఎస్ టిక్కెట్ ఆశించినప్పటికి భంగపాటు తప్పలేదు.పాతబస్తీ యాదవ సామాజిక వర్గానికి అధికంగా ఉండటంతో హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బిఆర్ఎస్‌టిక్కెట్‌ను కేటాయించారు. అదేవిధంగా హైందరి విద్యాసంస్థల చైర్మన్‌గా కొనసాగుతూ,మరో వైపు తన తండ్రి పేరిట స్థాపించిన గడ్డం గంగాధర్ ఫౌండేషన్ ద్వారా నియోజవర్గంలోనే కాకుండా పాతనగరంలోని చార్మినార్, చంద్రాయణగుట్ట, యాకుత్‌పురా, మలక్‌పేట్,కార్వాన్ నియోజకవర్గాలల్లో సామాజిక కార్యక్రమాలను చేపట్టారు.ప్రత్యేకంగా గ్రూపున1 పోస్టులకు ప్రత్యేక శిక్షణ తరగుతులను నిర్వహిస్తున్నాడు.కాంగ్రెస్‌పార్టీ6 గ్యారెంటీలను విఫలం చెందినట్లు ప్రజలల్లో తీసుకువెళ్లనున్నారు.

ఎలక్షన్ సందర్భంగా నారాయణగూడలో పోలీసులు కవాతు నిర్వహిస్తున్న దృశ్యం

రంగురంగుల బొమ్మలు.. కనిపించని చిరునామాలు

-నాసిరకం చిరుతిళ్లపై నియంత్రణ కరవు

-కల్తీ నూనెలతో తినుబండారాల తయారీ

-ప్యాకింగ్‌కు ఆకర్షితులవుతున్న చిన్నారులు

-అధికారులు పట్టించుకోకపోతే పెను ప్రమాదమే..

హైదరాబాద్, మార్చి 25,ప్రభాతవార్త: పీలే గాలి..తినే తిండి..తాగే నీరు ఇలా అన్ని కల్తీ మయం.డబ్బు సంపాదించేందుకు పలువురు అక్రమ మార్గాలు అనుసరిస్తూ అందినకాడికి దోచుకుంటున్నారు. అచ్చం అసలు పోలిన విధంగా నకిలీవి తయారు చేసి జనం మీదకు వదులుతున్నారు. ఆఖరుకు చిన్నారుల ఆహారాన్ని సైతం కల్తీ చేస్తూ ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. చాక్లెట్, బిస్కెట్ చిప్స్, నూడిల్స్, బేకరీ ఫుడ్స్, డ్రైఫ్రూట్స్ ఆదేదీ కల్తీకి అనర్హం అన్నట్లు వ్యవహరిస్తున్నారు. వాస్తవం తెలియక తల్లిదండ్రులు పిల్లలకు కోరిందే తడవుగా ప్రేమతో తినిపిస్తూ ఆనారోగ్యం పాలు చేస్తున్నారు. వస్తువేదైనా ఆకర్షనీయంగా కనిసిస్తే చాలు చిన్నపిల్లలు ఆకర్షితులవుతారు. ఇదే అదునుగా భావిస్తున్న పలు కంపెనీలు కల్తీ పరదార్థాలతో మార్కెట్లోకి విస్తురిస్తున్నాయి. ప్రధానంగా విద్యాసంస్థలు ఉన్న ప్రాంతాల్లోని దుకాణాలలో ఇవి ఎక్కువగా కనిపిస్తున్నాయి. దీంతో వీటిని తిన్న విద్యార్థులు, చిన్న పిల్లలుఅనారోగ్యం భారినపడి ఆసుపత్రి పాలవుతున్నారు. రంగురంగు ప్యాకేట్ల రూపంలో ఈనకిలీ చిరుతిళ్లు కనిసిస్తుండటంతో చిన్నపిల్లలు అవే కావాలని మారం చేస్తున్నారు మార్కెట్‌లో పుట్టగొడుగుల్లా విషపూరితమైన రసాయనాలతో కూడిన చిరుతిళ్లు పుట్టుకొచ్చి పిల్లల ఆరోగ్యంపై ప్రభావం చూపుతున్నాయి. ఇలాంటి ఆహార పదార్థాలను రాజేంద్రనగర్ సమీపంలోని కాటేదాన్‌లో గుట్టుచప్పుడు కాకుండా తయారు చేసి ఇతర ప్రాంతలకు సరఫరా చేస్తున్నట్లు సమాచారం. ఈనాసీరకం తినుబండారాలపైనే రోజూ లక్షల్లో వ్యాపారం జరుగుతుందంటే అతియశయోక్తి కాదు. ముఖ్యంగా శివారు ప్రాతమైన ఎల్బీనగర్,బిఎన్‌రెడ్డి, సంతోష్‌నగర్, అలాగే బాల్‌నగర్,షాపూర్ మల్లాపూర్ లాంటి ప్రాంతాల్లో ఇలాంటి నాసీరకమ్మె కల్తీ ఆహార పదార్థాల విక్రయాలు జోరుగా సాగుతున్నాయి.అయినా సంబంధిత కల్తీ నియంత్రణ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు.

పుట్టగొడుగుల్లా నాసీరకం తినుబండారాలు..

మంచి కంపెనీకి చెందిన చిప్స్ 100గ్రాములకు 20 రూపాయలు అని ప్యాకేట్ మీద ప్రకటిస్తే ..స్థానికంగా తయారైన చిప్స్‌కేవలం 10రూపాయలకే అందుబాటులో ఉంచుతున్నాయి. అయితే ఈచిప్స్‌లో నాణ్యత ఎంత వరకు ఉంటుందనేది ప్రశ్నార్థకం, క్వాంటిటీ ఎక్కువగా వస్తుండటంతో వీటని కొనుగోలు చేసేందుకు అందరూ ఎక్కువ ఆసక్తి చూపుతున్నారు.మార్కెట్‌లో బ్రాండెడ్ కంపెనీలను మినహాయిస్తే పలు నాసీరకం కంపెనీలు పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చాయి. తినుబండారాలకు రంగులు, చాట్ మసాల వేసి రంగు రుచిని జోడిస్తున్నారు. దీంతో పిల్లలు వాటినే ఇష్టంగా తింటున్నారు. పిల్లలు కూడా ఒకసారి అలవాటు పడ్డారు అంటే మళ్లీ వాటిని మరవడం లేదని తల్లిదండ్రులు వాపోతున్నారు.

రంగురంగుల బొమ్మలు..కనిపించని చిరునామాలు

చిన్నారులను ఆకర్షించేందుకు రకరకాల బొమ్మలను ము ద్రించి అమ్మకాలు కొనసాగిస్తున్నారు. ఇంకా కొన్ని ప్యాకేట్లలో రూపాయి కాయిన్స్, చిన్నచిన్న బొమ్మలు పెట్టి ప్యాకింగ్ చేస్తున్నారు. తయారు చేసే తినుబండారాలపై హైదరాబాద్, మేడ్చెల్,రంగారెడ్డిలకు చెందిన కంపెనీలుగా పేర్కొంటూ.పేరు, పదార్థం,బరువు మాత్రమే ముద్రిస్తున్నారు. ఎక్కడకూడా గడువుతేదీ, సంప్రదించాల్సిన నెంబర్లు ఉండకుండడా జాగ్రత్త పడుతున్నారు. ఎక్కువగా కిరణాలు,గల్లీ దుకాణాల్లో ఈనాసీరకం పదార్థాలను సరఫరా చేస్తున్నారు. మరీ కొందరు పెద్ద కంపెనీల పేర్లను ప్యాకేజీపై ముద్రిస్తూ ప్రజలను మోసం చేస్తున్నారు.నిజానికి చిరుతిళ్ల తయారీదారులు తప్పనిసరిగా ప్రభుత్వం నుండి అనుమతులు తీసుకోవాలి. ఆహార పదర్థాల నిపుణులను, న్యూట్రీషియన్స్‌తో ఎప్పటికప్పుడు తయారీ పదర్థాలను పరీక్షించాలి.ఇలా అన్ని నిబధనలు పాటించిన వారికే ఫుడ్ సేఫ్టీ స్టాండర్డ్ అథారిటీ ఆఫ్ ఇండియా నుండి అనుమతి లభిస్తుంది.కానీ తయారీ దారులు ఇవేవీ పాటించకుండా ఇష్టారాజ్యంగా చిరుతిళ్ల ఉత్పత్తి చేసి దందా కొనసాగిస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించిన కల్తీ చిరుతిళ్లపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

ఆన్‌లైన్ యాప్ నిర్వాహకుల వేధింపులు తాళలేక పోలీసులను ఆశ్రయించిన యువతి

సంజీవరెడ్డి నగర్,మార్చి 25 ప్రభాతవార్త: లోన్ కోసం ఆన్‌లైన్‌లో వెతికిన యువతిని సైబర్ నేరగాళ్లు మార్ఫింగ్ చేసిన విడియోలతో వేధింపులకు గురి చేయడంతో ఎస్.ఆర్.నగర్ పోలీస్‌లను ఆశ్రయించింది. సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రావణ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం అమీర్‌పేట ధరంకరం రోడ్డులోని ఓ హాస్టల్‌లో ఉంటున్న యువతి (24), ఆదివారం రోజున గూగుల్ ప్లే స్టోర్‌లో నుండి క్రిడిట్ స్కార్క్‌లైన్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసిన అనంతరం తీసుకున్న రుణానికి 50 శాతం వడ్డీ కట్టాలని, తీసుకున్న మొత్తన్నా 7 రోజుల వ వ్యధిలో చెల్లించాలని నిబంధనలు ఉండడంతో యాప్‌ను అనిస్టాల్ చేసింది. అనిస్టాల్ చేసినప్పటికి యువతి ఖాతాలో 4800 రూపాయలు క్రెడిట్ అయ్యావి. దీంతో బాధితురాలు యాప్‌లోని నెంబర్‌కు ఫోన్ చేసి తన అను మతి లేనిది డబ్బులు ఎందుకు పంపారని ప్రశించడంతో యాప్ నిర్వాహకులు డబ్బులు రిటన్ పంపించాలని యూపిఐడీని పంపించారు. మొత్తం నగదుతో పాటు తిరిగి 3200 వడ్డీ కూడా చెల్లించాలనిఫోన్ చేసి డిమాండ్ చేశారు. వడ్డీ చెల్లించకుంటే మార్ఫింగ్ చేసి విడియోలను ఆన్‌లైన్‌లో పోస్టు చేస్తామని బెదిరించారు. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఆర్‌నగర్ పోలీసులు కేసునమోదు చేసుకొని

కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో ఊపందుకున్న రాజకీయ పార్టీల వేడి

-టికెట్ల కోసం పోటీపడుతున్న పలువురు నేతలు



కంటోన్మెంట్,మార్చి 25 ప్రభాతవార్త: సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో రాజకయ వేడి ఊపందుకుంది. గత నవంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ నుంచి పోటీ చేసిన లాస్య నందిత ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో ఉప ఎన్నిక అనివార్యమైంది. అందు వల్ల సార్వత్రిక ఎన్నికలతో పాటు కంటోన్మెంట్ ఎన్నికలు కలిసి రావడంతో ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బిజెపి,బిఆర్ఎస్ నేతలు ఎన్నికల్లో ఉప ఎన్నికల్లో పోటీ చేసేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. దివంగత ఎమ్మెల్యేలు సాయన్న, లాస్య నందితల 2వ కుమార్తె నివేధిత బిఆర్ఎస్ పోటీ చేస్తానని ప్రకటించింది. అదే విధంగా మాజీ కార్పోరేషన్ చైర్మన్లు డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్, మన్నెక్రిషాంక్ గజ్జెల నాగేశ్‌లు బిఆర్ఎస్ టికెట్ కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. అదే విధంగా అదే విధంగా బిజెపి నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రముఖ నాయకుడు శ్రీగణేష్,గత ఎన్నికల్లో పోటీ చేసిన కాంగ్రెస్ అభ్యర్థి వెన్నెల గద్దర్, రాష్ట్ర నాయకుడు అద్దంకి దయాకర్‌లు కాంగ్రెస్ టికెట్ కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు.

బిజెపి నుంచి

కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో బిజెపి నుంచి కంటోన్మెంట్ మాజీ ఉద్యోగి పరశరామ్, బిజెపి జాతీయ మాదిగ అధ్యక్షుడు బంగారు లక్ష్మణ్ కుమార్తె శృతీ,మాజీ మంత్రులు శంకర్ రావ్ కుమార్తె సుస్మిత, విజయరామారావ్ కుమార్తె సురేఖ, బిజెపి నేతలు మాన్నె శ్రీనివాస్, జైనపల్లి శ్రీకాంత్, రజనీ రెడ్డిలు బిజెపి టికెట్ కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు.

బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో వలసలు

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చినందు వల్ల బిఆర్ఎస్ పార్టీలో పనిచేసిన ముప్పిడి గోపాల్, డి.బి.దేవేందర్, తెలంగాణ ఉద్యమ నేత రంగ రవిందర్ గుప్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. అదే విధంగా 7వ వార్డు బిఆర్ఎస్ అధ్యక్షుడు తేజ్‌పాల్, 150 డివిజన్‌కు చెందిన ఓదెల అజయ్, మారేడ్‌పల్లికి చెందిన సదానంద్ గౌడ్, 2వ వార్డుకు చెందిన రమేశ్‌లు కాంగ్రెస్‌లో చేరేందుకు ఆదివారం మాజీ మంత్రి మైనంపల్లి హన్మంతరావ్‌తో సంప్రదింపులు జరిపారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

కంటోన్మెంట్, మార్చి 25 ప్రభాతవార్త : ఓ లారి భీభత్సం సృష్టించింది. ముందుగా వెళ్లుతున్న బైకులను ఢికొట్టడంతో ఇద్దరు మృతి చెందారు. ఈ విశాధకర సంఘటన బోయిన్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. వెనుక నుంచి వేగంగా వచ్చిన లారి రెండు బైకులను ఢికొట్టడంతో మహిళ, మరో వ్యక్తి మృతి చెందారు. బోయిన్ పల్లి పోలీసుల కథనం ప్రకారం. గుండ్ల పోచంపల్లి కె.వి.రెడ్డి నగర్‌కు చెందిన ఆకాశవార్యకు ముషీరాబాద్‌కు చెందిన నందినితో గత ఏడాది వివాహం జరిగింది. సోమవారం హోలి పండుగను పురస్కరించుకొని గుండ్ల పోచంపల్లి నుంచి ముషీరాబాద్‌కు రాత్రి 11 గంటల సమయంలో వెళ్లుతున్న సమయంలో సుచిత్ర డెయిరీ ఫారం వద్దకు రాగానే

మృతి చెందిన నందిని

మృతి చెందిన ఆకాశ రాజు

వెనుక నుంచి వేగంగా వచ్చిన లారీ ఆకాష్ చవారియ నందిని ప్రయాణిస్తున్న రాయల్ ఎన్ఫిల్డ్ బెల్లెట్ ను ఢీకొట్టింది. దీంతో అదుపు తప్పి కింద పడిపోయారు. కింద పడిన నందినిపై లారి ముందు చక్రాలు వెళ్లి తీవ్ర గాయాలకు గురైంది.అదే లారి ముందు వెళ్లుతున్న మరో పల్సర్, ఆక్టివా హనాలను కూడా ఢికొట్టింది. దీంతో ఆకాష్ రాజ్, దుర్గాప్రసాద్‌లకు తీవ్ర గాయాలకు గురైయ్యారు. తీవ్ర గాయాలకు గురైన నందినిని ఆసుపత్రికి తరలించగా ఆమె అప్పటికే మృతి చెందింది. గాయాలకు గురైన ఆకాశరాజు కూడా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. మరో వైపు పల్సర్ బైకు పై ప్రయాణిస్తున్న దుర్గాప్రసాద్‌కు కూడా తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదానికి కారకుడైన డ్రైవర్ అక్కడి నుంచి పారిపోయాడు.దీంతో నాందిని భర్త ఆకాష్ చివారియ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

మహిళను బెదిరించి రూ.98వేలు దోచేశారు

యూసుఫ్‌గూడ, మార్చి 25, ప్రభాతవార్త : ముంబై పోలీసులమంటూ ఓ మహిళలను బెదిరించిన నేరగాళ్ళు..ఆమె బ్యాంకు ఖాతా నుంచి రూ.98వేలు దోచేశారు. మధురానగర్ పోలీసుల కథనం ప్రకారం వెంగళరావునగర్ కాలనీలో నివాసముండే షెఫాలి పులుగుర్తి(25)కు ఈ నెల 21వ తేదీన ఫెడెక్స్ కొరియర్ పేరిట ఫోన్ కాల్ వచ్చింది. మీ ఆధార్ కార్డ్, ఫోన్ నంబర్‌పై ముంబై నుంచి ఇరాన్‌కు ప్యాకేజి బుక్ అయిందని చెప్పారు. ఆ ప్యాకేజీలో ముంబై నార్కోటిక్స్ బ్యూరో పోలీసులు 50ఎల్ఎస్‌డి స్ట్రిప్స్, ఇతర అక్రమ వస్తువులు ఉన్నాయని చెప్పారని తెలిపారు. తాను హైదరాబాద్‌లో ఉంటానని, ఆ ప్యాకేజీని తాను పంపలేదని షెఫాలి చెప్పినా వారు వినిపించుకోలేదు. ముంబై పోలీసులకు కాల్ బదిలీ చేస్తున్నట్లు చెప్పి కాల్‌ను బదిలీ చేశారు. ముంబై నార్కోటిక్స్ పోలీసులమని పరిచయం చేసుకున్న ఓ వ్యక్తి విచారించాల్సి ఉన్నదని చెప్పి.. మీఫోన్‌లో స్కైప్ యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకోవాలని సూచించారు. అనంతరం వీడియో కాల్‌లో పోలీసు యూనిఫామ్‌లో ఉన్న ఓ వ్యక్తి ఆమె ఆధార్ కార్డ్ చూపించాలని అడిగాడు.మీ ఆధార్ కార్డ్ వివిధ టెర్రరిస్టుల ఖాతాలకు లింక్ చేసి ఉన్నదంటూ భయ భ్రాంతులకు గురి చేశారు.పోలీసు యూనిఫామ్ లో ఉన్న వ్యక్తులు, పోలీసు స్టేషన్ మాదిరిగానే కని పించ డంతో బాధితురాలు పోలీసులు గానే భావించిం ది. దా దాపు 3గంటల పాటు ఆమె వ్యక్తిగత వివరా లు సేకరించారు.

చిన్నారుల ముందు తల్లిదండ్రులు బాధ్యతాయుతంగా మెలగాలి

-లయన్స్‌క్లబ్ మాజీ గవర్నర్ , ఫిలాంత్రపిస్ట్ జగన్‌మోహన్‌రెడ్డి

సాంస్కృతిక కార్యక్రమాలతో ఉర్రూతలూగిస్తున్న విద్యార్థులు

కుత్బుల్లాపూర్, మార్చి 25 ప్రభాతవార్త :

తల్లిదండ్రులు తమ పిల్లలముందు బాధ్యతతో ఉంటేనే సమాజం గర్వించదగ్గ పౌరులుగా మారుతారని లయన్స్‌క్లబ్ మాజీ గవర్నర్, ఫిలాంత్రపిస్ట్ జె.జగన్ మోహన్‌రెడ్డి సూచించారు. చింతల్ పద్మానగర్ రింగ్‌రోడ్డులో గల మెమోరీస్ ఆఫ్ ఫ్యూచర్‌కిడ్స్ వార్షికోత్సవం ఎల్ఎస్ ఫంక్షన్‌హాలులో పాఠశాల డైరెక్టర్ కె.ఆరుణారెడ్డి ఆధ్వర్యంలో ఎంఎఫ్‌కెస్ ఆనివల్ ఫెస్ట్ 2024ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మేడ్చెల్ మల్కాజిగిరి ట్రస్మా అధ్యక్షులు కె.రామేశ్వర్‌రెడ్డితో కలిసి పాల్గొని ప్రసంగించారు. తల్లిదండ్రుల ప్రవర్తనను సునిషితంగా పరిశీలించి తమ భవిషత్‌ను విద్యార్థులు రూపొందించుకుంటారని అన్నారు. తల్లిదండ్రులు చెప్పేమాటల్లో అబద్దాలు, అంబద్ధ విషయాలు వుంటే బాల్యం నుండే విద్యార్థులు అలవర్చుకుంటారనే సృహతో జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ట్రస్మా మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు కె.రామేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ నర్సరీ, ఎల్‌కెజి, యుకెజి, మెదటి, రెండవ తరగతి విద్యార్థులతో నిర్వహిస్తున్న మెమోరీస్ ఆఫ్ ఫ్యూచర్‌కిడ్స్ పాఠశాల ఉపాధ్యాయులను అభినందించారు. అనంతరం చిన్నారులు నిర్వహించిన వివిధ నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి విజయలక్ష్మి , ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన కల్చరల్ ప్రైడ్, ట్రెడిషనల్ అటియర్ లోభాగంగా వివిధ నృత్యాలు తల్లిదండ్రులు, ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

ఘనంగా అయ్యప్ప స్వామి ఆరట్టు వేడుకలు..



అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన పండితులు

కెపిహెచ్‌బి కాలనీ, మార్చి 25, ప్రభాతవార్త

అయ్యప్ప స్వామి జన్మదినం ఆరట్టు జరుపుకునే ప్రత్యేక రోజున కూకట్‌పల్లి హౌస్బైస్టాప్ కాలనీలోని అయ్యప్ప స్వామి ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం పంచామృతాలతో, పుష్పాలతో అభిషేకం, మధ్యాహ్నం అన్న ప్రసాదాల కార్యక్రమం, సాయంత్రం కలశపూజ, పడిపూజ, భజన, అనంతరం తీర్థప్రసాదాలు, అల్పాహారం మొదలగు కార్యక్రమాలు ఆలయ కమిటీ సభ్యులచే, రామకృష్ణ పంతులు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మేడ్చల్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, బీసీ సమాజ్ జర్నలిస్టు ఫోరం సభ్యులు తెల్ల హరికృష్ణ మాట్లాడుతూ అత్యంత ముఖ్యమైన రోజు అయ్యప్ప స్వామి వారి జన్మదినం ఆరట్టు స్వామి వారు శబరిమల సన్నిధానం నుండి పంబ నదీ దగ్గరకు ఏనుగు అంబారీపైన వస్తారని పంపానదిలో స్వామివారికి పంబ ఆరట్టు నిర్వహిస్తారన్నారు. స్వామి వారు తిరిగి సన్నిధానం చేరుకుంటారు. స్వామి వారికి ఆరట్టు నిర్వహించే కొలను పంబ నది దగ్గర మనం పంబ గణపతికి వెళ్ళే మెట్లు ఎదురుగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, వీరేందర్, రాజేష్, కమల్నాథ్, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

నేడు నార్సింగిలో బిఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశం : నర్సింహా

నార్సింగి, మార్చి 25 ప్రభాతవార్త :

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో నేడు నార్సింగి మున్సిపల్ పరిధిలోని ఓమ్ కన్వెన్షన్‌లో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశంను నిర్వహిస్తున్నామని ఆ పార్టీ అధ్యక్షులు రామేశ్వరం నర్సిహ్మా తెలిపారు. ఈ సమావేశానికి మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్, చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య, సీనియర్ బిఆర్ఎస్ నాయకులు కిషన్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, మున్సిపాలిటీల చైర్మన్‌లు, పార్టీ మున్సిపల్, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు హాజరువతారని వివరించారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గెలుపు కోసం అనుసరించాల్సిన వ్యూహం, ప్రచారాలపై ఈ సమావేశంలో చర్చించడం జరుగుతుందని నర్సిహ్మా తెలిపారు. ఈ సమావేశంకు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున తరళి వచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు.

అయ్యప్ప స్వామి పూజా మహోత్సవంలో పాల్గొన్న రాజేశ్వరరావు

అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న రాజేశ్వరరావు

కెపిహెచ్‌బి కాలనీ, మార్చి 25, ప్రభాతవార్త

కూకట్‌పల్లి వివేకానంద నగర్ కాలనీలో గల శ్రీ అయ్యప్ప స్వామి దేవస్థానంలో స్వామి వారి ఉత్తర నక్షత్ర జన్మదినాన్ని పురష్కరించుకుని ఏర్పాటు చేసిన పూజా మహోత్సవంలో దేవాలయ ధర్మకర్త, బీజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారి యోగేశ్వర శర్మ ఆధ్వర్యంలో ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఉత్తర నక్షత్ర జన్మదినాన్ని ఘనంగా నిర్వహిస్తున్నామని, దేవాలయంలో జరిగే పూజా కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటున్నారని, అయ్యప్ప స్వామి దీవెనలు ప్రతి ఒక్కరిపై ఉంటా యన్నారు. ప్రతి పండుగను ఆనందగా జరుపుకోవాలని, ప్రతి ఒక్క భక్తుడికి పూజ కార్యక్రమంలో పాల్గొనెల ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ పూజారులు, దేవాలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

మైలార్‌దేవ్‌పల్లిలో వైభవంగా హోలీ మహోత్సవాలు

హోలీ మహోత్సవాలలో పాల్గొన్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి

మైలార్‌దేవ్‌పల్లి,మార్చి 25 ప్రభాతవార్త :

రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్‌దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలలో హోలీ మహోత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. మైలార్‌దేవ్‌పల్లిలో జరిగిన హోలీ వేడుకల్లో స్థానిక కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి, సీనియర్ బిజెపి నాయకులు తోకల శ్రీశైలం రెడ్డితో పాటు పలువురు బిజెపి నాయులు పాల్గొన్నారు. జిహెచ్ఎంసికి చెందిన పారిశుద్ధ్య పనుల కార్మికులు కార్పొరేటర్‌కు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజశారు. కాగా హిందీ భాషీయులు ఎక్కువగా ఉన్న అత్తాపూర్, కాటేదన్, ఉప్పర్‌పల్లి ప్రాంతాలలో సోమవారం హోలీ మహోత్సవాలు వైభవంగా జరిగాయి.

నగరంలో హోలీ పండుగ...గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు

బేగంబజార్,మార్చి25 ప్రభాతవార్త:

హోళి పండుగను పురస్కరించుకుని నగరంలోని పలు చోట్ల ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగుకుండా గట్టి పోలీసు బందో బస్తును ఏర్పాట్లు చేశారు. గోషామహల్ నియోజకవర్గంలోనిఅబిడ్స్ , అఫ్జల్‌గంజ్, బేగంబజార్, షాహినాయత్‌గంజ్, సుల్తాన్‌బజార్, మంగళ్‌హాట్, హాబీబ్‌నగర్ తదితర పోలీస్ స్టేషన్ల ప్రాంతాలలోని చౌరస్తాలలో పోలీసు పికెట్లు ఏర్పాట్లు చేశారు. జరిగే కాముని దహనం జరిగే ప్రాంతాలలో కూడా పోలీసు పికెట్లను నియమించారు. రంగులు తమ బస్తీల్లో చల్లుకోవాలని రోడ్లపై రంగులు చల్లుకుంటే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని నగర పోలీస్ కమీషనర్ ఆదేశాలు జారీ చేయడంతో ఆయా పోలీస్ స్టేషన్ల ఇన్‌స్పెక్టర్లు కాముని దహనం చేసే ప్రాంతాలలో పోలీసు పికెట్లను నియమించి బందోబస్తును పర్యవేక్షించారు. తెలంగాణ భజరంగ్ సేనా అధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మన్‌రావుగుప్త, ప్రధాన కార్యదర్శి సూర్య శుక్లా, పలువురు హోళి వేడుకల్లో పాల్గొన్నారు. హోళిపండుగను పురస్కరించుకుని నగరంలోని ప్రధానమార్కెట్‌లో రకరకాల రంగులను జోరుగా వినియోగదారులు కొనుగొలు చేస్తున్నారు. కోఠి, అబిడ్స్, సుల్తాన్‌బజార్, బడిచౌడి, అఫ్జల్‌గంజ్, నాంపల్లి, బేగంబజార్, గౌలిగూడ, పురానాపూల్, గోషామహల్, మంగళ్‌హాట్ తదితర ప్రాంతాలలో కాముని దహనం చేశారు. దీనికితోడుకోఠి, బేగంబజార్, అఫ్జల్‌గంజ్, బడిచౌడి, సుల్తాన్‌బజార్, దూల్‌పేటతదితర ప్రాంతాలలోని కొనుగొలుదారుల

హోళి వేడుకలల్లో పాల్గొన్న సేనా ప్రతినిధులు ఎన్.ఆర్.లక్ష్మన్‌రావుగుప్త

కోసం రకరకాలైన రకరకాలైన రంగులను విక్రయిస్తున్నారు. ఈ రంగులను 15 రూపాయలనుంచి మొదలుకుని 100 రూపాయల వరకు విక్రయిస్తున్నారు. హోళి పండుగను ఆనందోత్సవాల మధ్య జరుపుకునేందుకుగాను యువతీ యువకులతో దుకాణాలుకీటకీటలాడుతున్నాయి బేగంబజార్, బర్తన్‌బజార్, ఫీల్‌ఖానా, గౌలిగూడ, అబిడ్స్ , సుల్తాన్‌బజార్, కోఠి, పాన్‌మాన్‌టెక్కిడి, కందస్వామిలైన్ తదితర ప్రాంతాలలో రకరకాలైన గులాల్‌పొడర్లు, సునేర్, పిచ్‌కారిలను జోరుగా విక్రయించారు. కాగా హోళి పండుగను పురస్కరించుకుని నగరంలోని పార్థికులస్థులు రెండు రోజుల పాటు కుటుంబసమేతంగా హోళి పండుగను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది. పార్థికులస్థులు హోళి పండుగను పరస్పరం రంగులు చల్లుకుంటారు. నగరంలోని పార్థికులస్థులలో కాళివాలా, చౌకాట్‌వాలా, నకట్‌వాలా, శక్తివాలా తదితర పేర్లతో నివసించే వారు అధికంగా నగరంలో సీజన్ల పండ్ల వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తుంటారు. నిజాం పరిపాలనలో సైనికులు పని చేయడంతో వారికి నిజాం రాజు నగర శివారు ప్రాంతంలోని జల్‌పల్లి గ్రామంలో వందల ఎకరాల భూమిని ఉచితంగా పార్థికులస్థులకు వ్రాసి ఇచ్చారు. ఈ నేపథ్యంతో జల్‌పల్లి గ్రామంలో అమ్మవారి ప్రతిష్టించినట్లు పురాణాలు తెలుపుతున్నాయి. ప్రతి యేటా హోళి పండుగను పురస్కరించుకుని నగరంలోనే రాష్ట్రంలోని వివిధ జిల్లాలో నివసించే పార్థికులస్థులు నగరానికి చేరుకుని జల్‌పల్లి గ్రామానికి పెద్ద ఎత్తున్న కుటుంబ సమేతంగా తరలి వెళ్లి వారి కులదేవతాల ముందు మేకలను బలి ఇవ్వడం జరుగుతుంది. కుటుంబ సమేతంగా అక్కడికి చేరుకుని కుల పెద్ద సమక్షంలో పూజలను చేయడం ఆనవాయితీగా వస్తుందని పలువురు పార్థికులస్థులు తెలిపారు. హోళి పండుగను ఆనందత్సోవాల మధ్య జరుపుకుంటారు. గతాన్ని మరిచి పరస్పరంతో స్నేహ సంబంధాలతో ప్రశాంత జీవితం గడపాలన న్నదే హోళి పండుగ ముఖ్య ఉద్దేశ్యం

సాహిత్య సామాజికసేవ ఎంతో అవసరం

-సివిల్‌కోర్టు సీనియర్ సూపరింటెండెంట్ అంజనీకుమారి

నాంపల్లి, మార్చి 25 ప్రభాతవార్త :

నేటి సమాజంలో ప్రతీఒక్కరిలో సామాజిక, సాహిత్యసేవలు ఎంతో అవసరమని సివిల్ కోర్టు సీనియర్ సూపరింటెండెంట్ అంజనీకుమారి అన్నారు. ఈ సందర్భంగా ఆశీష్ సాహిత్య సమాజ సేవా ట్రస్ట్ లోగోను ఆమె ఆవిష్కరించి ట్రస్టు చేసే సామాజిక సేవా కార్యక్రమాలను సవివరపరిచారు. ఎంవివిటి ఆశిష్ ఇంటర్నేషనల్ కల్చరల్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో భారత్ వికాస్ పరిషత్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సత్యవీణ రచించిన రామంభజే పుస్తకాన్ని పూర్వ రాష్ట్ర గనులశాఖ డైరెక్టర్ వి.డి.రాజగోపాల్ గంట మనోహరారెడ్డి, దీపక్‌న్యాతి, వెంకటస్వామినాయుడు, రామకృష్ణ చంద్రమౌళి, సూర్యప్రకాష్‌రావు, రాధాకుసుమ తదితరులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం సాహితీ వీణా కుసుమాలు వార్షికోత్సవం సందర్భంగా వర్ల వేణుగోపాల్‌రావు అధ్యక్షతన 30మంది కవులతో కవిసమ్మేళనం ఆసక్తికరంగా సాగింది. చివరిగా కవులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాంబాబు, ఆశీష్, విజ్ఞత, అనీష్, శైలజ, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సేవాట్రస్ట్ లోగోను ఆవిష్కరిస్తున్న అంజనీకుమారి, రాజగోపాల్, మనోహరరెడ్డి తదితర అతిథులు

మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా 30న రాష్ట్ర సదస్సు

-హాజరు కానున్న వామపక్షాల రాష్ట్ర నాయకులు

చిక్కడపల్లి, మార్చి 25 ప్రభాతవార్త:

కేంద్రంలో బిజెపి ప్రభుత్వం దేశ ప్రజల సమస్యలు పరిష్కరించడంలో విఫలమైందని వామపక్షాలు విమర్శించాయి. ఈ మేరకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శ తమ్మినేని వీరభద్రం, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సిపిఐ(ఎంఎల్) మాస్‌లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ సహాయ కార్యదర్శి సాదినేని వెంకటేశ్వరరావు, సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నేత జెవి.చలపతిరావు, ఎంసిపిఐ(యు) నేత గాదగోని రవి, సిపిఐ(ఎంఎల్) రాష్ట్ర కార్యదర్శి ప్రసాదన్న, సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ రమేశ్‌రాజా, ఆర్ఎస్‌పి రాష్ట్ర కార్యదర్శి జానకీ రాములు, ఎస్‌యుసిఐ(సీ) రాష్ట్ర కార్యదర్శి సిహెచ్.మురహరి, ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర కార్యదర్శి బి.నరేందర్‌రెడ్డిలతో కూడిన ఒక సంయుక్త ప్రకటన విడుదల చేసింది. ప్రజల దృష్టిని పక్కదోవ పట్టించే కార్యక్రమాలకే ప్రాధాన్యత ఇస్తున్నారే తప్ప ప్రజజా సమస్యలను పరిష్కరించడంలో బిజెపి ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని విమర్శించారు. మతోన్మాద విధానాలను ముందుకు తెస్తోందని, నియంతృత్వ విధానాలను అమలు చేస్తోందని, ప్రతిపక్ష పార్టీలు పాలిస్తున్న రాష్ట్రాల్లోని గవర్నర్ వ్యవస్థను తమ స్వార్థ ప్రయోజనాల కోసం వాడుకుంటూ ఆయా ప్రభుత్వాలను పడగొడుతోందని ఆరోపించారు. సార్వత్రిక ఎన్నికలకు ముందు కూడా ఈడీ, ఐటి దాడులతో ప్రతిపక్షాల గొంతు నొక్కుతోందని, రాజ్యాంగ విరుద్దంగా 'పౌరసత్వ సవరణ చటనం-2019(సిఏఏ)ను తీసుకు వచ్చిందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో బిజెపి ప్రజావ్యతిరేక, మతోన్మాద, కార్పొరేట్ విధానాలను నిరసిస్తూ 11 వామపక్ష పార్టీల రాష్ట్ర కమిటీల ఆధ్వర్యంలో మార్చి 30న ఉదయం 10 గంటలకు బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో రాష్ట్ర సదస్సు నిర్వహించబోతున్నట్లు వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా విస్తృత ప్రచారం, కార్యాచరణను రూపొందించడం జరుగుతుందని, ఈ సదస్సులో ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

రెడ్డి కార్పొరేషన్ ఏర్పాట్లు పట్ల హర్షం

-ఒసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జి.కరుణాకర్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న కరుణాకర్‌రెడ్డి

సైఫాబాద్, మార్చి 25 ప్రభాతవార్త :

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే సిఎం రేవంత్‌రెడ్డి రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తూ నిర్ణయం తీసుకోవడం హర్షించదగ్గ పరిణామమని ఒసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జి.కరుణాకర్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఒసిలకు ప్రత్యేక ట్రస్టును అమలుచేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం చారిత్రాత్మకమైందని ఆయన ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రెడ్లను పూర్తిగా విస్మరించి కార్పొరేషన్ ఏర్పాటు చేయకుండా నిర్లక్ష్యం వహించిందన్నారు. పేద రెడ్లను ఆదుకునేందుకు రూ. 2 వేల కోట్ల నిధులను వెంటనే విడుదల చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు పటోళ్ల నాగిరెడ్డి, నాయకులు ప్రతాప్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రామిరెడ్డి, మాణిక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శ్రామికవర్గం కోసం పోరాడిన కృషీవలుడు పొట్లూరి

ఎఐటియుసి నేత ఉజ్జిని రత్నాకర్‌రావు

సైఫాబాద్, మార్చి 25 ప్రభాతవార్త :

అసాధారణమైన ట్రేడ్ యూనియన్ నాయకుడిగా, శ్రామికవర్గం కోసం జీవితాంతం పోరాడిన కృషీవలుడు పొట్లూరి నాగేశ్వరరావు అని ఎఐటియుసి నేత ఉజ్జిని రత్నాకర్‌రావు కొనియాడారు. హైదరాబాద్, హిమాయత్‌నగర్, ఎఐటియుసి రాష్ట్ర కార్యాలయం, సత్యనారాయణరెడ్డి భవన్‌లో సోమవారం పొట్లూరి నాగేశ్వర్‌రావు 16వ వర్ధంతి సభ ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి ఎం.నరసింహ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పొట్లూరి చిత్రపటానికి రత్నాకర్‌రావు, ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాలరాజ్, కార్యదర్శి బి.వెంకటేశం తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రత్నాకర్‌రావు మాట్లాడుతూ మెరుగైన సామాజిక భద్రతా చర్యల కోసం జరిగిన అనేక పోరాటాలకు పొట్లూరి నాగేశ్వర్‌రావు నాయకత్వం వహించాడన్నారు. డా. రాజ్ బహదూర్‌గౌర్, కె.ఎల్.మహేంద్ర వంటి ట్రేడ్ యూనియన్ దిగ్గజాల స్ఫూర్తితో సంఘటిత, అసంఘటిత రంగాలల్లోని కార్మికుల హక్కుల కోసం పొట్లూరి ఉద్యమాలు నిర్మించేవారన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి నాయకులు బి.వెంకటయ్య, ఎండి ఒమర్‌ఖాన్, కొంరెల్లి బాబు, లతీఫ్, కృష్ణ, జగన్‌గౌడ్, రాములు పాల్గొన్నారు.

ఓ.యూ ఆర్ట్స్‌కాలేజ్ ముందు హోలి ఆడుతున్న విధ్యార్థులు

బాలానగర్‌లో యువకుడి హత్య..

-గంజాయి తాగించి హత్య చేసిన స్నేహితుడు

కెపిహెచ్‌బి కాలనీ, మార్చి 25, ప్రభాతవార్త

స్నేహితుడిని ఇంటి నుంచి తీసుకెళ్ళిన యువకుడు గంజాయి తాగించి గొడవపడి కత్తితో పొడిచి హత్య చేసిన ఉదంతం బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. మృతుడి కుటుంబ సభ్యుల కథనం ప్రకారం సుమిత్రానగర్‌కు చెందిన పులి ప్రణీత్ తేజ (20), సమీర్ (20) చిన్ననాటి స్నేహితులు. వీరిద్దరు చిల్లర దొంగతనాలు చేస్తూ జులాయిగా తిరుగుతూ గంజాయి, మద్యానికి బానిసలయ్యారు. ఇటీవల ప్రణీత్ తన స్నేహితుడు సమీర్ తల్లి విషయంలో దుర్భాషలాడాడు. తరుచూ కామెంట్ చేస్తుండడంతో పలుమార్లు వద్దని వారించినా మార్పు కనిపించలేదు. పగ పెంచుకున్న సమీర్ ఎలాగైన ప్రణీత్‌ని చంపేయాలని నిర్ణయించుకున్నాడు. జేబులో కత్తి పెట్టుకుని గంజాయి తీసుకొని ఆదివారం ఉదయం 11 గంటల సమయంలో తేజ ఇంటికెళ్ళాడు. బటయటికి వెళ్దామని చెప్పడంతో తేజ అతనితో వెళ్ళాడు. ఏపీహెచ్ కాలనీ మైదానంలో పార్కింగ్ చేసి ఉన్న ఓ ప్రైవేట్ బస్సులో ఇద్దరూ ఎక్కి సాయంత్రం వరకు గంజాయి తాగారు. తర్వాత తేజ ప్రవర్తన విషయాన్ని సమీర్ ప్రశ్నించాడు. మైకంలో ఇరువురి మధ్య మాటామాటా పెరిగి తీవ్ర ఘర్షణకు దారి తీసింది. దీంతో సమీర్ కత్తితో ప్రణీత్ పొట్టలో పలుమార్లు కసితీరా పొడిచాడు. ప్రాణాలు కోల్పోయాడని ధృవీకరించుకున్నాక వెళ్ళిపోయాడు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టు నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించి మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. నిందితుడిని అదుపులోకి తీసుకుని పోలీసులు విచారిస్తున్నారు. హత్యకు కారణం ఇదేనా? ఇంకేమైనా కారాణాలు ఉన్నాయా అనే కోణంలో విచారణ చేస్తున్నారు.

ఇంటి నుంచి వెళ్లిన వ్యక్తి అదృశ్యం..

కొంపల్లి, మార్చి 25, ప్రభాతవార్త

ఇంటి నుంచి బయటికి వెళ్లిన వ్యక్తి అదృశ్యమైన సంఘటన బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో సరానందిని ఎంక్లేవ్ బాప్టిస్ట్ చర్చ్ కాలనీ, ప్రగతి నగర్‌లో నివాసం ఉంటున్న డి.నవీన్ (41) ప్రైవేట్ ఎంప్లాయిగా పనిచేస్తున్నాడు. ఆదివారం సాయంత్రం 7గంటలకు తను నివసిస్తున్న అపార్ట్‌మెంట్ నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. కొంత సమయం తరువాత వాళ్ళ కుటుంబ సభ్యులు ఎన్నిసార్లు తన మొబైల్‌కి ఫోన్ చేసినా ఫోన్ స్విచ్‌ఆఫ్ అని వచ్చింది. అపార్ట్‌మెంట్ వాచ్‌మెన్‌ని అడగగా నవీన్ అనే వ్యక్తి సాయంత్రం 7గంటలకు నడుచుకుంటూ బయటికి వెళ్లినట్లు తెలిపాడు. తన గురించి చుట్టు ప్రక్కల వెతికిన ఆచూకీ లభించలేదు. వాళ్ళ బంధుమిత్రులకు ఫోన్ ద్వారా విచారించగా అక్కడికి రాలేదని తెలిపారు. నవీన్ అన్న డి.సురేష్ వీర్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

చార్మినార్‌లో ఘనంగా హోలీ వేడుకలు

హోలీ వేడుకల్లో పాల్గొన్న హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బిజెపి అభ్యర్థి కె.మాధవి లత

చార్మినార్,మార్చి 25 ప్రభాతవార్త :

పాతబస్తీ చార్మినార్, యాకుత్‌పుర, చాంద్రాయణగుట్ట అసెంబ్లీ నియోజకవర్గాలలో సోమవారం హోలీ వేడుకలను ప్రజలు ఎంతో వైభవంగా జరుపుకున్నారు. మార్వాడీలు, రాజస్థానీలు, గుజరాతీలు, హర్యానీలు, బెంగాలీలు ఎక్కువగా నివాసం ఉంటున్న ఘాన్సీ బజార్ డివిజన్‌లో సోమవారం హోలీ మహోత్సవాలు ఘనంగా జరిగాయి. ఘాన్సీ బజార్ డివిజన్‌లో హోలీ పండుగ వాతావరణం కనిపించింది. కబూతర్‌ఖానాలో మహేశ్వరీ సమాజం ఆధ్వర్యంలో జరిగిన హోలీ మహోత్సవాలలో హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బిజెపి అభ్యర్థి కె.మాధవి లతతో పాటు పలువురు పాల్గొన్నారు. పాతబస్తీలో పోలీసులు గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు. సీనియర్ బిఆర్ఎస్ నాయకులు పుస్తె శ్రీ కాంత్ పురానాపూల్‌లో జరిగిన హోలీ వేడకల్లో నాయకులతో కలిసి పాల్గొన్నారు.

సిఎం రేవంత్‌రెడ్డిని కలిసిన చార్మినార్ కాంగ్రెస్ నాయకులు

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసిన చార్మినార్ నియోజకవర్గం కాంగ్రెస్‌పార్టీ ఇంఛార్జి ముజీబుల్లా షరీఫ్

చార్మినార్,మార్చి 25 ప్రభాతవార్త :

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని చార్మినార్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి ముజీబుల్లా షరీఫ్ కలిసి నియోజకవర్గం సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ముజీబుల్లా షరీఫ్‌తో పాటు పలువురు కార్యక్రమంలో పాల్గొన్నారు.

మతోన్మాతులకంటే ప్రమాదం మందకృష్ణ

- మాలమహానాడు జాతీయాధ్యక్షుడు పబ్బతి శ్రీకృష్ణ

నాంపల్లి, మార్చి 25 ప్రభాతవార్త :

దేశంలో అణగారిన కులాల ప్రజలను మనుషులుగా మార్చిన అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగాన్ని మారుస్తామంటూ పార్లమెంటు, బయట బహిరంగసభలో బిజెపి, కేంద్రమంత్రులు మాట్లాడుతున్నా మాదిగలు బిజెపికే ఓట్లెయ్యమని చెబుతున్న మందకృష్ణ మతోన్మాదులకంటే ప్రమాదమని మాలమహానాడు జాతీయాధ్యక్షుడు పబ్బతి శ్రీకృష్ణ ఆవేదన వ్యక్తపరిచారు. దేశ ప్రభుత్వరంగ సంస్థలను ఆదాని అంబానీలకు మోదీ, అమిత్‌షా బంధువులకు అమ్మిన తర్వాత రిజర్వేషన్లు ఎక్కడవున్నాయో తెలంగాణ దళిత ప్రజలకే కాక మొత్తం అణగారి నివర్గాలకు చెప్పాల్సిన బాధ్యత ఆయనమీదే ఉందన్నారు. దయచేసి మాదిగ సోదరులు మందకృష్ణ బిజెపి ఏజెంట్ అని తెలుసుకొని మోసపోవద్దని కోరారు.

జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్యకు పాల్పడిన యువకుడు

మైలార్‌దేవ్‌పల్లి,మార్చి 25 ప్రభాతవార్త : జీవితంపై విరక్తి చెందిన ఓ యువకుడు శ్మశాన వాటికలో ఆత్మహత్యకు పాల్పడిన సోమవారం అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.....ఇన్‌స్పెక్టర

నేడు జరిగే పార్లమెంట్ స్థాయి సదస్సును విజయవంతం చేయండి : ఎమ్మార్పీఎస్

సమావేశంలో పాల్గొన్న నేతలు

సికింద్రాబాద్, మార్చి 25 ప్రభాతవార్తః
ఎస్సీ రిజర్వేషన్‌ల వర్గీకరణ చట్టబద్ధత మీద అనేకసార్లు హామీలు ఇచ్చి వాటిని అమలు జరుపకుండా మదిగలను నమ్మించి ద్రోహం చేసిన కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలను రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో భూస్థాపితం చేయడమే మాదిగల లక్ష్యమని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు నరేష్ మాదిగ అన్నారు. బౌద్ధనగర్ డివిజన్ న్యూఅశోక్‌నగర్ అర్బన్ డెవలప్‌మెంట్ కమ్యూనిటీహాల్‌లో ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల జిల్లా అత్యవసర కార్యావర్గ సమావేశం జరిగింది. ఈ కార్యాక్రమంలో పాల్గొన్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ, పార్లమెంట్ ఎన్నికల్లో ఎమ్మార్పీఎస్ వైఖరి మీద మంగళవారం బోయిగూడ ముదిరాజ్ భవన్‌లో సికింద్రాబాద్ పార్లమెంట్ స్థాయి సదస్సును నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సదస్సులో ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మదిగ పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యాక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ జాతీయ అధికార ప్రతినిధి బొర్ర భిక్షపతి మాదిగ, ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి కొమ్ము శేఖర్, నగర అధ్యక్షుడు నరసింహరావు, శివ, శివప్రసాద్, సాయి కుమార్, రాములు, దప్పు మల్లికార్జున్ మాదిగ పాల్గొన్నారు.

ఎస్సీఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా సీతారాం ఎన్నిక

సమావేశమైన సంఘం నేతలు

సికింద్రాబాద్, మార్చి 25 ప్రభాతవార్తః
డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సీతాఫల్‌మండి ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా బీదలబస్తీకి చెందిన నందారం సీతారాం మాదిగ నియమితులయ్యారు. బీదలబస్తీ గ్రౌండ్‌లో జరిపిన సమావేశంలో సీతారాంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డాక్టర్ బీఆర్ అంబెద్కర్ ఆశయాలకు అనుగుణంగా ఎస్సీ,ఎస్టీ,బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ పనిచేస్తుందని సీతారాం తెలిపారు. కమిటీలో జీఎం మల్లేష్,గడ్డం ప్రసాద్, విద్యాసాగర్, భాస్కర్‌గిరి, జీవి కృష్ణారావు,రాజు,గోవర్ధన్, చలపతి, శివప్రసాద్, రంజిత్‌కుమార్, వెంకట్, సాయి, సత్యనారాయణ, లక్ష్మీ, లలిత సభ్యులుగా ఎన్నుకున్నారు.

శివసాయినగర్‌లో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు

సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహిస్తున్న దంపతులు

సరూర్‌నగర్, మార్చి 25 ప్రభాతవార్త: హైదరాబాద్ శివార్లలోని మీర్‌పేట్ శివసాయినగర్ శ్రీ గౌరీ నీలకంఠేశ్వర స్వామి సమేత శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయంలో సోమవారం సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అర్చకులు వేణుగోపాల స్వామి, లక్ష్మీ గణపతిరావులు భక్తిశ్రద్ధలతో వ్రతాలు జరిపించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు సంతోష్‌రెడ్డి, వెంకటకృష్ణారావు, వెంకట రమణ, రామ్మోహన్‌రావులతో పాటు పలువురు పాల్గొన్నారు.

జాతీయ అంతర్జాతీయ విధానాలపై విద్యార్థుల్లో అవగాహన పెంచాలి

-ట్రస్మా జిల్లా అధ్యక్షుడు రామేశ్వర్‌రెడ్డి

కుత్బుల్లాపూర్, మార్చి 25 ప్రభాతవార్త
జాతీయ అంతర్జాతీయ విషయాలపై విద్యార్థుల్లో అవగాహణ కల్పించడం ఎంతో ముఖ్యమని మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా ట్రస్మా అధ్యక్షులు, లయన్ కె.రామేశ్వర్‌రెడ్డి అన్నారు. మాడల్ జి-20 శిఖరాగ్ర సదస్సు 2024 సదస్సును విద్యార్థులచే నిర్వహించిన రంగారెడ్డినగర్ బ్రైట్ కాన్సెప్ట్ విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఈసందర్భంగా కరస్పాండెంట్, ప్రిన్సిపల్ లయన్ వినోద్‌జాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. విద్యార్థులకు ప్రై మినిష్టర్, సెక్రెటరీ జనరల్స్ నిర్వహించే వివిధ సమావేశాలు, వారు తీరుకునే నిర్ణయాలు, అమలు, పర్యావరసానాలు వంటి అనేక అంశాలపై విద్యార్థిదశనుండే అవగాహణ వుండటంద్వారా జాతీయాస్థాయి పోటీలకు విద్యార్థులను తీర్చిదిద్దినట్లవుతుందని సూచించారు. బ్రైట్ కాన్సెప్ట్ హైస్కూల్ కరస్పాండెంట్, ప్రిన్సిపల్ లయన్ వినోద్‌జాగవ్ మాట్లాడుతూ విద్యార్థుల్లో సమాజహితం కోసం కష్టించే విధానంపై అవగాహన కల్పించాలని సూచించారు. బ్రైట్ స్టూడెంట్స్ బ్రైట్ ఫూచర్ అనేనినాదంతో అన్ని విషయాలతో తమ విద్యార్థులు ప్రతిభావంతులుగా తీర్చిదిద్దటమే తమ లక్ష్యమన్నారు. గత సంవత్సరం తమ విద్యార్థులు నిర్వహించిన మాక్ పార్లమెంట్ అమలుతీరుకు పార్లమెంట్ అధికారులు స్పందించి అభినందన పత్రాలను పంపించిన విషయం గుర్తుచేశారు. సమాజాభ్యున్నతిలో విద్యార్థులు భాగస్వాములు కావాలంటే విద్యార్థుల తల్లిదండ్రుల ప్రోత్సాహం, ఉపాధ్యాయుల కృషి ఎంతగానో తోడ్పడతాయని అన్నారు. నాలుగవ తరగతి నుండి తొమ్మిదవ తరగతి విద్యార్థులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పనితీరు, ఆర్థిక వ్యవస్థ పాలనావిధానం, ఉన్నత విద్య, ఉద్యోగాల కల్పన వంటి అంశాలలో అవగాహణ కల్పించేవిధంగా బ్రైట్ కాన్సెప్ట్ హైస్కూల్ ప్రత్యేకశ్రద్ధ కనబరుస్తుందని లయన్ వినోద్ జాదవ్ తెలిపారు. సమాదేశంలో పాఠశాల ఇంచార్జి అయేషా, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

సికింద్రాబాద్ క్లబ్ టోర్నమెంట్స్ విజేతలకు సన్మానం

క్రికెట్ పోటీల్లో విజయం సాధించిన స్వరూప్‌ను సన్మానిస్తున్న చొల్లేటి రమేశ్ తదితరులు

కంటోన్మెంట్,మార్చి 25 ప్రభాతవార్త:
సికింద్రాబాద్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్స్‌లో 8 క్లబ్‌లు పాల్గొనగా మారేడ్‌పల్లి డక్కన్ క్లబ్ ప్రథమ స్థానం కైవసం చేసుకుంది. జూబ్లీ హిల్స్ క్లబ్ 2వ ఎస్థానంలో నిలిచింది. క్రికెట్ టోర్నమెంట్స్‌లో ప్రథమ స్థానంలో నిలిచిన కెప్టెన్ స్వరూప్‌ను మారేడ్‌పల్లి సుబ్రమణ్య స్వామి దేవాలయం ట్రస్ట్ బోర్డు మెంబర్ మారేడ్‌పల్లి న్యూ క్లబ్ ప్రతినిధి చొల్లేటి రమేశ్ విజేతలకు శాలువకప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు.

మోండా మార్కెట్ హోళీ సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తదితరులు

హోళీ ఆడుతున్న నేతలు

హోళీ ఆడుతున్న అనాథలు, మతిస్థిమితం లేని వారు

హోళీ సంబరాల్లో మాజీ మేయర్ తీగల కృష్ణారెడ్డి

చిన్నారులతో హోళి వేడుకల్లో పాల్గొన్న లాలాగూడ ఇన్స్‌పెక్టర్ పల్లె పద్మ

పారుశుద్ధ్య కార్మికులకు రంగులు పూస్తున్న డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి,

ప్రతాప్‌కు హోళీ శుభాకాంక్షలు తెలుపుతున్న ఎస్ఎఫ్ఏలు

హోళీ సంబరాల్లో పాల్గొన్న చిక్కడపల్లి పోలీసుస్టేషన్ ఇన్స్‌పెక్టర్ ఏరుకొండ సీతయ్య

హోళీ వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

గండిపేట మండలంలో రంగుల కేళీ ఆడుతున్న పిల్లలు, పెద్దల దృశ్యం

హోళీ సంబరాల్లో గాంధీనగర్ కార్పొరేటర్ పావనీ వినయ్‌కుమార్

ఘనంగా హోళీ సంబరాలు

మోండా డివిజన్‌లో

కంటోన్మెంట్,మార్చి 25 ప్రభాతవార్త: హోళీ పండగ పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం మోండా డివిజన్‌లోని బండిమెట్టులో బిఆర్ఎస్ నేత నాగులు ఆధ్వర్యంలో నిర్వహించిన హోళీ వేడుకలకు మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పాల్గొని చిన్నారులతో కలిసి ఫొటోలు దిగుతూ బిఆర్ఎస్ కార్యకర్తలు, అభిమానులతో కలిసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గణేష్ దేవాలయం చైర్మన్ ఓదెల సత్య నారాయణ, బిఆర్ఎస్ నాయకులు అమర్, వెంకటేశ్,బాల్‌రాజ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా మారేడ్‌పల్లిలోని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని నివాసంలో బిఆర్ఎస్ నాయకులు, అభిమానులు పాల్గొని తలసానికి రంగులు పూసి శుభాకాంక్షలు తెలిపారు.

బ్రహ్మణ వాడిలో .. .

బేగంపేట్‌లోని బ్రహ్మణ వాడిలోని శ్రీ నల్లపోచమ్మ అమ్మవారి దేవాలయంలో సోమవారం అమ్మవారి ఆలయ పునర్నిర్మాణ విగ్రహ ప్రతిష్ట జరిగి 40 రోజులు పూర్తైన సందర్భంగా ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలకు మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు శ్రీహరి, ఆరిఫ్,ఆలయ నిర్వాహకులు నరేశ్‌లు పాల్గొన్నారు.

సికింద్రాబాద్ నియోజకవర్గంలో

సికింద్రాబాద్, మార్చి 25 ప్రభాతవార్తః హోళీ పండుగను పురస్కరించుకొని సికింద్రాబాద్ నియోజకవర్గంలో ఘనంగా జరుపుకున్నారు. కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఆదం సంతోష్ ఆధ్వర్యంలో చిలకలగూడ,సీతాఫల్‌మండి, బౌద్ధనగర్, వారాసిగూడ, పార్సిగుట్ట తదితర ప్రాంతాల్లో నేతలు, కార్యాకర్తలతో కలిసి హోళీ జరుపుకున్నారు. గంటా రాజుసాగర్, డాడిగ సందీప్‌రాజు, కృష్ణారావు, నవీన్, రవిశంకర్, సాయి, కార్తిక్ తదితరులు కార్యాకర్తలకు రంగులు చల్లుతూ సంబరాలు జరుపుకున్నారు.

మాతృదేవోభవ అనాధాశ్రమంలో

సరూర్‌నగర్, మార్చి 25 ప్రభాతవార్త: నాదర్‌గుల్‌లోని మాతృదేవోభవ ఆశ్రమంలో అనాధలు, మతిస్థిమితం లేని వారిచే హోళీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆశ్రమ వ్యవస్థాపకుడు గట్టు గిరి ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా అనాధలు, మతిస్థిమితం లేని ఉత్సాహంగా హోళీ ఆడారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ సిబ్బంది, గట్టు గిరి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

హోళీ సంబరాల్లో తీగల కృష్ణారెడ్డి

తెలంగాణ తొలి కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వాన్ని బలపరిచి ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని నగర మాజీ మేయర్, మహేశ్వరం మాజీ శాసన సభ్యుడు తీగల కృష్ణారెడ్డి పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మీర్‌పేట్ మేడిబౌలిలోని టికెఆర్ క్యాంపు కార్యాలయంలో సోమవారం హోళీ సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పలువురు నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి తీగలకు హోళీ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇదే ఉత్సాహంతో కాంగ్రెస్ ఎంపి అభ్యర్థులను గెలిపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పల్లె పాండుగౌడ్, సామిడి గోపాల్‌రెడ్డి, లోహిత్‌రెడ్డి, సిద్దాల బాలప్ప, ఆగమయ్య, బేర బాలకిషన్, బబ్బూరి ఆనంద్ గౌడ్, ధన్‌రాజ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

హోలివేడుకల్లో ఇన్స్‌పెక్టర్ పద్మ

తార్నాక, మార్చి 25 ప్రభాతవార్త: హోలి పండుగ సందర్భంగా సోమవారం లాలాగూడ ఇన్స్‌పెక్టర్ పల్లె పద్మ లాలాపేట్‌లో చిన్నారులతో కలిసి హోలి సంబురాల్లో పాల్గొన్నారు.చిన్నారులకు రంగులు పూయడంతో పాటు ఆమె కూడా పూయించుకొని వేడుల్లో మునిగితేలారు. ఈ సందర్భంగా ఇన్స్‌పెక్టర్ మాట్లాడుతూ చిన్నారులతో రంగల హోలిలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. విధినిర్వాహణలో తాము ఏరియాల్లో తిరుగుతూనే హోలీని జరుపుకున్నామని చెప్పారు.

డిప్యూటీ మేయర్ క్యాంపు కార్యాలయంలో

తార్నాకలోని నగర డిప్యూటీ మేయర్ క్యాంపు కార్యాలయంలో డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు సోమవారం ఘనంగా హోలి సంబురాలు జరుపుకున్నారు. జీహెచ్ఎంసీ కార్మికులతో పాటు మూస్లీం మహిళలు సైతం మత సామరస్యం ఉట్టిపడేలా రంగులు చల్లుకుని సంబరాల్లో మునిగి తేలారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ నగర వ్యాప్తంగా ప్రజలు హోలిని ఘనంగా జరుపుకున్నారని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలో ప్రజలు సంక్షేమం, అభివృద్ధిలో దేశానికే ఆదర్శంగా నిలిచేలా ప్రణాళికతో ముందుకు సాగుతున్నారని కొనియాడారు. ఈ సందర్భంగా ప్రజలకు హోలిపండుగ శుభాకాంక్షలు తెలిపారు.

మాజీ డిసిసి అధ్యక్షులు నివాసంలో ...

పేట్ బషీరాబాద్, మార్చి 25, ప్రభాతవార్త : హోలీ పండుగ సందర్భంగా రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు కె.యం.ప్రతాప్‌ను సోమవారం తన నివాసంలో కుత్బుల్లాపూర్ సర్కిల్ ఎస్ఎఫ్ఏలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ప్రతాప్ మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలకు హోలీ పండుగ శుభాకాంక్షల తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఏలు చిట్యాల శివకుమార్, రస్తాపురం రవీందర్, పంగాల గణేష్, ప్రవీణ్, మొగులయ్య, అనిల్, బాపుగారి రవికుమార్, సంతప్ కుమార్, స్వామి దాస్, మల్లేష్ యాదవ్, శ్యామ్, శివరామ కృష్ణ, జార్జ్ తదితరులు పాల్గొన్నారు.

చిక్కడపల్లిలో..

చిక్కడపల్లి, మార్చి 25 ప్రభాతవార్త: శాంతికి, సౌభ్రాతృత్వానికి ప్రతీక హోలీ వేడుక అని చిక్కడపల్లి పోలీసు స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఏరుకొండ సీతయ్య అన్నారు. సోమవారం చిక్కడపల్లి పోలీసుస్టేషన్ పరిధిలోని వివిధ ప్రాంతాలకు వెళ్లి చిన్నపిల్లలతో కలిసి హోలీ సంబురాలు పాల్గొన్నారు. ఇన్‌స్పెక్టర్‌తో పాటు స్టేషన్ సబ్‌ఇన్‌స్పెక్టర్‌లతో కలిసి చిన్నపిల్లలతో కలిసి హోలీ సంబురాల్లో పాల్గొన్నారు. అన్ని వర్గాల ప్రజలను ఏకం చేసే వేడుక హోలీ అని, ఈ రంగుల పండుగ హోలీ ప్రజల జీవితాలను సప్తవర్ణ శోభితం చేయాలని ఆకాక్షించారు.

గాంధీనగర్‌లో ..

హోలీ సంబరాలతో గాంధీనగర్ డివిజన్‌లోని వివిధ ప్రాంతాలలో ప్రతి ఒక్కరు ఉత్సాహంగా పాల్గొన్నారు. కామదహనాలు అనంతరం హోలీ వేడుకలకు శ్రీకారం చుట్టడం ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగా ఆదివారం రాత్రి వివిధ ప్రాంతాలలో ఈ కార్యక్రమం జరుపుకోవడంతో సోమవారం హోలీ సంబురాల్లో యువతీ యువకులు మునిగితేలారు. గాంధీనగర్ డివిజన్‌లోని అశోక్‌నగర్, జవహర్ నగర్ ప్రాంతాలలో హోలీ పండుగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత గుర్రం శంకర్ ఆధ్వర్యంలో ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గుర్రం చంద్రకళ, గుర్రం గణేష్, బాలు మిశ్రా, భాస్కర్‌రెడ్డి, కంది శ్రీనివాస్, నాగభూషణం, మీనా తదితరులు పాల్గొన్నారు.

గాంధీనగర్ డివిజన్‌లో..

గాంధీనగర్ డివిజన్‌లో స్థానిక కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్ సోమవారం ఉత్సాహంగా పాల్గొన్నారు. గాంధీనగర్ డివిజన్‌లోని అశోక్‌నగర్, జవహర్‌నగర్ ప్రాంతాలలో హోలీ పండుగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావనీ వినయ్‌కుమార్‌తో పాటు బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయకుమార్, బిజెవైఎం మహాంకాళి జిల్లా అధ్యక్షుడు మద్దూరి శివాజీ, బిజెపి నేతలతో కలిసి ఘనంగా జరుపుకున్నారు.

గండిపేట్ మండలంలో

నార్సింగి, మార్చి 25 ప్రభాతవార్త : గండిపేట్ మండలంలో "హోళీ" వేడుకలు ఘనంగా జరిగాయి. మండలంలోని బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్, మణికొండ, నార్సింగి మున్సిపాలిటీల్లో ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు, ఆడ,మగ, చిన్న పిల్లలు అందరూ ఆనందగా ఒకరికొకరు రంగులు పూసుకొని హోళీ పర్వదినాన్ని ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. అనంతరం మిఠాయిలు తినిపించుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. యువకులు బైక్‌లపై కేరింతలు కొడుతూ ఒక కాలనీ నుంచి మరో కాలనీకి తిరిగి తమ స్నేహితులందరిని కలుసుకొని రంగుల కేళీ హోలీని జరుపుకున్నారు. గ్రామాలు, కాలనీలలోని రోడ్లన్నీ రంగుల మయంగా మారాయి. నార్సింగి మున్సిపాలిటీలో మున్సిపల్ చైర్ పర్సన్ రేఖ యాదగిరి, వైస్ ఛైర్మన్ వెంకటేష్ యాదవ్, కౌన్సిలర్లు శివారెడ్డి, ఉషారాణి, సునీత గణేష్, అరుణ యాదవ్, యాదమ్మ, విజయ్ బాబు, దుర్గేష్ యాదవ్‌లు తమ స్నేహితులు, అనుచర గణంతో పెద్ద ఎత్తున హోలీ సంబరాలు జరుపుకున్నారు. అలాగే బండ్లగూడ జాగీర్ మాజీ మేయర్ మహేందర్‌గౌడ్, డిప్యూటీ మేయర్ రాజేందర్‌రెడ్డి, కార్పోరేటర్లు మద్దెల లత ప్రేమ్ గౌడ్, చంద్రశేఖర్, సంతోషి రాజిరెడ్డి, రవీందర్‌రెడ్డి, శ్రీనాథ్‌రెడ్డి, స్రవంతి నరేందర్, నిఖిలారెడ్డి, మాలతీ నాగరాజు, సాగర్‌గౌడ్, నాయకులు పాపయ్యయాదవ్, నాగరాజు, పాండు, రాజిరెడ్డిలు మంచిరేవులలో మాజీ సర్పంచ్ మేకల ప్రవీణ్ యాదవ్, మాజీ వైస్ ఎంపిపి లంకల పాపిరెడ్డి, పొన్న రమేష్, వట్టినాగులపల్లిలో మాజీ ఎంపిటిసి గొల్ల నాగేష్ యాదవ్, ఖానాపూర్‌లో మాజీ ఎంపిపి తలారి మల్లేష్ ముదిరాజ్, గండయ్య ముదిరాజ్, మణికొండలో వైస్ ఛైర్మన్ నరేందర్‌రెడ్డి, ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి, బిఆర్ఎస్ అధ్యక్షులు బుద్దోలు శ్రీరాములు తదితరులు హోళీ వేడుకలు ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు.

కాంగ్రెస్ పార్టీలో కార్యకర్తలకు తగిన గుర్తింపు ఉంటుంది : బండి రమేష్

కెపిహెచ్‌బి కాలనీ, మార్చి 25, ప్రభాతవార్త
కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పని చేసే వారికి తగిన గుర్తిపు ఉంటుందని కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బండి రమేష్ అన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ కార్యకర్త మహమ్మద్ షరీఫ్ నాలుగు సంవత్సరాల క్రితం బ్రెయిన్ స్ట్రోక్‌తో తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. దీంతో అతనికి అత్యవసరమైన నేపథ్యంలో బండి రమేష్ గతంలోనే లక్ష రూపాయల లెటర్ ఆఫ్ క్రెడిట్ ఇప్పించారు. షరీఫ్ ఆరోగ్యం కొంతమేర మెరుగు కావడంతో ప్రస్తుతం బోరబండ ప్రాంతంలోని అల్లాపూర్‌లోని తన నివాసంలో ఉంటున్నారు. కాగా షరీఫ్ ఆరోగ్యం విషయమై సమాచారం తెలుసుకున్న రమేష్ మరోసారి సోమవారం అతని ఇంటికి వెళ్ళి పరామర్శించారు. ప్రస్తుతం షరీఫ్ ఆరోగ్య పరిస్థితిపై కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. డాక్టరల సూచన మేరకు తగు ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని సూచించారు. షరీఫ్ ఆరోగ్య పరిస్థితిని పార్టీ దృష్టికి తీసుకువెళ్ళి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.

సమావేశంలో మాట్లాడుతున్న బండి రమేష్

స్వర్ణ పతకాన్ని సాధించిన విశాల్

యూసుఫ్‌గూడ, మార్చి 25, ప్రభాతవార్త :
ఆరవ ఇంటర్‌నేషనల్, థాయి మార్షల్ ఆర్ట్స్ గేమ్స్ 2024లో భాగంగా పుకెట్‌లో ఈ నెల 9 నుండి 17వ తేది వరకు నిర్వహించిన ప్రపంచ జీత్ కునెడో ఛాంపియన్‌షిప్‌లో నగరానికి చెందిన రాయిల విశాల్ స్వర్ణ పతకాన్ని సాధించి తెలంగాణకు ప్రత్యేక గుర్తింపును తెచ్చారు. ఈ సందర్భంగా విశాల్ ప్రతిభను గుర్తించిన కమిటీ సభ్యులు విశాల్‌తో పాటు కోచ్ ఇప్ప రవిందర్ ప్రదర్శించిన డెమాన్స్ట్రేషన్‌ను అభినందిస్తు జీత్ కునెడో ప్రపంచ గ్రాండ్ మాస్టర్ కిమ్ చేతుల మీదుగా రవిందర్‌ను ఘనంగా సత్కరించి తనకు సైతం స్వర్ణ పతకం అందజేశారు. ఈసందర్భంగా ఎర్రగడ్డలోని తన కార్యాలయంలో రవిందర్ మాట్లాడుతూ జీత్ కునెడో అన్నది ఓల్డ్ మార్షల్ ఆర్ట్స్, నేటికి యువతీ యువకుల్లో మక్కువ ఉండడం నాకు ఎంతో సంతోషాన్ని కల్గిస్తుంది. విశాల్ శ్రద్ధతో శిక్షణ పొంది నేడు స్వర్ణ పథకం సాధించి ఎంతో మంది యువకులకు ఆదర్శంగా నిలుస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు. జీత్ కునెడో కళకు గుర్తింపు తీసుకురావాలన్న తలంపుతో అవంతినగర్‌తోట కమ్యూనీటి హాల్, అలాగే పలు ప్రవేటు పాఠశాలలో యువకులకు, విద్యార్థులకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నాను. తన కళను గుర్తించిన తెలంగాణ ప్రభుత్వం సెల్ఫ్ డిఫెన్స్ మేరకు ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థిలకు మార్షెల్ ఆర్ట్స్‌పై శిక్షణ ఇవ్వాలని నన్ను నియమించడం ఎంతో సంతోషాన్ని కల్గిస్తుందని తెలిపారు.

ఆధ్యాత్మికతకు మూలాలు భారతీయ సంగీతం నృత్యం

- రాష్ట్ర భాషా సాంస్కృతికశాఖ డైరెక్టర్ డా. మామిడి హరికృష్ణ

రవీంద్రభారతి, మార్చి 25 ప్రభాతవార్త :
భారతీయ శాస్త్రీయ, సంప్రదాయ సంగీత నృత్యాలు మానసిక ఉల్లాసానికి, శారీరక దృఢత్వానికి, వికాసానికి, ఆరోగ్యానికి, ఆలోచనాశక్తిని పొందించి చైతన్యపరచడం ఆధ్యాత్మికమార్గంలో పయనింపజేసి ఆనందమయ జీవితాన్ని ప్రసాదిస్తాయన్న తెలంగాణ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ పూర్వ ఛైర్మన్ కోలేటి దామోదర్‌గుప్తా, తల్లిదండ్రులు తమ పిల్లలకు చిన్ననాటి నుండే వారి అభిరుచికి అనుగుణంలో సంగీత నృత్యకళలను తప్పక నేర్పించాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ సంచాలకుడు డా. మామిడి హరికృష్ణ గత ఎన్నో ఏళ్లగా ఈ రమణారావు, లలితారావులు జాతీయస్థాయిలో కళాప్రదర్శనలు ఏర్పాటుచేసి వీటిని పోషిస్తూ ప్రోత్సహిస్తూ విశ్వవ్యాప్తం చేయడం ముదావహమని అభినందించారు. భారత్ ఆర్ట్స్ అకాడమీ, ఏబిసి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో రవీంద్ర భారతి ప్రదాన మందిరంలో ఈరోజు ఉదయం నుండి సాయంత్రం వరకు సంగీత నృత్యకళాకారులు, గురువులకు స్వర్ణనంది పురస్కారాల ప్రదానోత్సవానికి దైవజ్ఞశర్మ సభాధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన దామోదర్‌గుప్తా విశిష్ట అతిథులు డా. మామిడి హరికృష్ణ, జ్యోతిరెడ్డి, విష్ణుప్రియ, సిద్ధార్థ్, నిర్వాహక సంస్థల అధ్యక్షులు లయన్ కె.వి.రమణారావు, లయన్ లలితారావు తదితర అతిథులతో కలిసి ఈనాటి ప్రదర్శనల్లో పాల్గొన్న కళాకారుల గురువులు జ్యోతిరెడ్డి తదితర 35మందిని ఘనంగా సత్కరించి స్వర్ణనంది అవార్డులను, కళాకారులకు జ్ఞాపికలను అందజేసి ఎంతగానో అభినందించారు. కళాకారులు సంగీత నృత్యప్రదర్శనలతో హోరెత్తించి ఆహుతులను ఎంతగానో అలరించి ప్రశంసలందుకున్నారు.

జ్యోతిరెడ్డికి స్వర్ణనందితో సత్కరిస్తున్న దామోదర్‌గుప్తా, మామిడిహరికృష్ణ, దైవజ్ఞశర్మ, రమణారావు, లలితారావు తదితర అతిథులు

IN THE COURT OF THE HON'BLE ADDL JCJ CUM V ADDL.MM COURTS MEDCHAL-MALKAJGIRI DISTRICT AT L.B NAGAR
O.S.No. 102 of 2024

Sri. Bommagoni Lavanya Goud & others .....Plaintiffs.
AND
The Tahasildar Ghatkesar Mandal, and another .....Defendants
To
All concerned

NOTICE

Take notice that the plaintiffs filed the above Suit for Declaration to declare that the plaintiffs herein are the absolute owners and possessors to the Farm Site No.1234m, in Sy.No's 294,295 admeasuring 440 Square Yards or equivalent to 368.02 Square Meters Situated at Aushapur Village Hyderabad, T.S. and bounded by **North:** Farm Site No.1233, **South**: Neighbours Land , **East:** Farm site No.1224,

బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలి: సబితా ఇంద్రారెడ్డి

జై తెలంగాణ నినాదాలు చేస్తున్న సబితా ఇంద్రారెడ్డి: చిత్రంలో ఎమ్మెల్యేలు ప్రకాశ్‌గౌడ్, యాదయ్య, ఎమ్మెల్సీలు, కాసాని జ్ఞానేశ్వర్ తదితరులు

సరూర్‌నగర్, మార్చి 25 ప్రభాతవార్త: అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం కోల్పోయి కష్టకాలంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీకి వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు అండగా నిలబడి పార్లమెంట్‌లో తెలంగాణ గొంతుక వినబడేలా చేయాలని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ళ సబితా ఇంద్రారెడ్డి పిలుపునిచ్చారు. జిల్లెలగూడ సామ యాదిరెడ్డి కన్వెన్షన్ హాల్‌లో చేవెళ్ళ బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌కు మద్దతుగా సబితాఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో మహేశ్వరం నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాకు చెందిన పార్టీ ఎమ్మెల్యేలు ప్రకాష్‌గౌడ్, కాలే యాదయ్య, ఎమ్మెల్సీలు సురభి వాణిదేవి, యెగ్గే మల్లేషం, దయానంద్‌గుప్త తదితర ప్రముఖులతో పాటు చేవెళ్ళ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ హాజరయ్యారు. ప్రతిష్టాత్మకంగా జరిగిన ఈ సమావేశంలో సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ తరపున 2014లో ఎంపిగా గెలిచిన కొండా విశ్వేశ్వర్‌రెడ్డి ప్రస్తుతం బిజెపి తరపున అదే విధంగా 2019లో టిఆర్ఎస్ తరపున ఎంపిగా విజయం సాధించిన గడ్డం రంజిత్‌రెడ్డిలు కాంగ్రెస్ తరపున పోటీ చేస్తున్నారనీ బిఆర్ఎస్‌కు ప్రత్యర్థులుగా మారిన వారిని ఈ ఎన్నికల్లో చిత్తుగా ఓడించి జడ్పీ ఛైర్మన్‌గా, ఎమ్మెల్సీగా జిల్లాకు సేవలందించిన బడుగు, బలహీనవర్గాల నేత బిఆర్ఎస్ పార్టీ చేవెళ్ళ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించాలని ఆమె కోరారు. ఈ సమావేశంలో మీర్‌పేట్ మేయర్ ముడావత్ దుర్గ దీప్‌లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రరెడ్డి, బడంగ్‌పేట్, మీర్‌పేట్ పార్టీ అధ్యక్షులు రామిడి రాంరెడ్డి, అర్కల కామేష్‌రెడ్డి, పలువురు కార్పొరేటర్లు, నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ పిచ్చుకల దినోత్సవ వేడుకలు

పిచ్చుక గూళ్లు, తొట్టెలను పంపిణీ చేస్తున్న దృశ్యం

వనస్థలిపురం, మార్చి 25 ప్రభాతవార్త : ప్రపంచ పిచ్చుకల దినోత్సవాన్ని పురస్కరించుకుని జాగృతి అభ్యుదయసంఘం, ఊ స్కూల్, సామాజిక కార్యకర్త గద్దె విజయ్ నేతల సంయుక్త ఆధ్వర్యంలో బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ గాయత్రినగర్ బ్యాంక్ కాలనీలోని ఊ స్కూల్ ప్రాంగణంలో పిచ్చుక గూళ్ళు, వీధి జీవుల దాహార్తిని తీర్చేందుకు నీటి తొట్టెలు, కొన్ని రకాల ఔషధ మొక్కలు, పర్యావరణ బట్ట సంచులను 150మందికి ఉచితంగా పంపిణీ చేసారు. జాగృతి ఛైర్మన్ భావన శ్రీనివాస్ సభాధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బి.ఎన్.రెడ్డి తూర్పు శివారు కాలనీల ప్రతినిధులు, గాయత్రి నగర్ బ్యాంక్ కాలనీవాసులతో పాటు పలు ప్రాంతాల పర్యావరణ ప్రేమికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌తో పాటు పలు వక్తలు మాట్లాడుతూ మనిషి మనుగడ సృష్టిలోని ఇతర జీవులతో ముడిపడి ఉందని, ప్రత్యేకించి పిచ్చుకలు మన ఆహార పంటలను ఆశించి వచ్చే చీడ పురుగులు, క్రిమి కీటకాదులను తినేసి మనకు పంటలు తిండి గింజలను మిగులుస్తాయని, ఇన్ని రకాలుగా ఉపయోగపడే మూగ జీవాలను కాపాడుకోవాల్సిన అవసరం మనకుందని గుర్తు చేశారు, ఈ కార్యక్రమంలో ఊ స్కూల్ ప్రిన్సిపల్ జ్యోతి, భద్రారెడ్డి, కామేష్, గౌరిశెట్టి మనోజ్‌కుమార్, కాలనీల అధ్యక్షులతో పాటు మహిళలు, పర్యావరణ పరిరక్షకులు పాల్గొన్నారు.

డిసిసి ప్రధాన కార్యదర్శిగా ఎం.పద్మారెడ్డి

సరూర్‌నగర్, మార్చి 25 ప్రభాతవార్త: రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డిసిసి) ప్రధాన కార్యదర్శిగా మహేశ్వరం నియోజకవర్గం మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిన ఎం.పద్మారెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు డిసిసి అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా మంద మల్లమ్మ చౌరస్తా సమీపంలోని డిసిసి కార్యాలయంలో ఉత్తర్వులను ఆమెకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలో పార్టీని మరింత పటిష్టం చేయడానికి కృషి చేయాలనీ వచ్చే ఎంపి ఎన్నికల్లో చేవెళ్ళ నుండి కాంగ్రెస్ అభ్యర్థి గెలుపుకు గట్టిగా పని చేయాలని సూచించారు. ఉత్తర్వులు అందుకున్న పద్మారెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో ప్రధాన కార్యదర్శి పదవి అప్పగించిన వారికి, సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

జాతీయ రోల్ బాల్ పోటీలకు ఏంజిల్ ఎంపిక

ట్రోఫీ, మెడల్‌ను అందుకున్న రోల్ బాల్ క్రీడాకారిణి ఏంజిల్

సరూర్‌నగర్, మార్చి 25 ప్రభాతవార్త: శంషాబాద్ విమానాశ్రయ సమీపంలోని దెకాత్లాన్ ప్రాంగణంలో జరిగిన రాష్ట్ర స్థాయి రోల్ బాల్ పోటీల్లో గోల్ కీపర్‌గా అద్భుతమైనప్రతిభ కనబరచిన బాలాపూర్ మండలం జిల్లెలగూడ మెగా సిటీ గ్రామర్ స్కూల్‌కు చెందిన విద్యార్థిని డి.ఏంజిల్ డెహ్రాడూన్‌లో జరిగే జాతీయ రోల్ బాల్ పోటీలకు ఎంపికైంది. హైదరాబాద్, మహబూబ్‌నగర్, మేడ్చల్, రంగారెడ్డి, జనగాం జిల్లాలకు చెందిన జట్లు పాల్గొన్న అండర్ 16 రోల్ బాల్ పోటీల్లో హైదరాబాద్ తరపున గోల్ కీపర్‌గా ఆడిన ఏంజిల్ అసమాన ప్రతిభ కనబరచి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించింది. ఈ నేపథ్యంలో డెహ్రాడూన్‌లో జరుగనున్న నేషనల్ పోటీలకు ఎంపికైన బాలికకు ట్రోఫీని, మెడల్‌ను అందజేసి సన్మానించారు.

మలక్‌పేటలో ఘనంగా హోళీ వేడుకలు

హోళీ సంబురాలను నిర్వహిస్తున్న దృశ్యాలు

మలక్‌పేట, మార్చి 25 ప్రభాతవార్త : మూసారాంబాగ్‌లోని శాలివాహననగర్ ఎస్‌బిఐ పార్కువద్ద సీనియర్ నాయకులు బొక్క గోవర్ధన్‌రెడ్డి, దండెం రాజశేఖర్‌రెడ్డిల ఆధ్వర్యంలో హోళీ వేడుకలు ఘనంగా జరిగాయి. పెద్దలు, చిన్నారులు అందరూ రంగులు జల్లుకుని సందడి చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంగురంగుల హోళీ పండుగ అందరి జీవితాలలో కొత్త వెలుగులను తీసుకురావాలని ఆకాంక్ష వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో దొంతుల మాణిక్‌రెడ్డి, బొక్క మధుసూదన్‌రెడ్డి, జిట్టా సురేందర్‌రెడ్డి, రాములు, పున్‌రెడ్డి కృష్ణారెడ్డి, మందడి సందీప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఓల్డ్ మలక్‌పేటలో... ఓల్డ్ మలక్‌పేట శ్రీ పోచమ్మ దేవాలయంవద్ద చౌకి రవికుమార్, వేముల విజయ్‌కుమార్, బుగుడాల రాజుల ఆధ్వర్యంలో హోళీ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో చీపురు రాజారావుగౌడ్, శ్రీకాంత్, చౌకి రాజు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

నాదర్‌గుల్‌లో ఎన్‌పిఎల్ క్రికెట్ పోటీలు ప్రారంభం

క్రికెట్ ఆడి ఎన్‌పిఎల్ పోటీలను ప్రారంభిస్తున్న బడంగ్‌పేట్ మేయర్ పారిజాత

సరూర్‌నగర్, మార్చి 25 ప్రభాతవార్త: బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాదర్‌గుల్‌లో ఎన్‌పిఎల్ (నాదర్‌గుల్ ప్రీమియంలీగ్) క్రికెట్ పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన మేయర్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి క్రికెట్ ఆడి లాంఛనంగా పోటీలను ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణించి పైకి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రోటోకాల్ కార్యదర్శి బంగారు బాబు, నాయకులు యెల్చల పురుషోత్తంరెడ్డి, సుభాన్ యాదవ్, సుభాష్‌రెడ్డి, విజయ్, హరి, అనిల్, రజని, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

కార్తికరెడ్డి ఆధ్వర్యంలో హోలి వేడుకలు

హోలి వేడుకల్లో పాల్గొన్న నగర మాజీ మేయర్ బండ కార్తికచంద్రా రెడ్డి

తార్నాక, మార్చి 25 ప్రభాతవార్త : మాజీ మేయర్ బండ కార్తిక రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం తార్నాకలో ఘనంగా హోలి వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు పారుశుద్య కార్మికులకు రంగులు చల్లి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఆ సందర్భంగా కార్తిక రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు హోలిని ఎంతో ఘనంగా జరుపుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సీనియర్ నాయకులు బండ చంద్రా రెడ్డి, మల్లికంటి వీరన్న, కొన్నె సంపత్, బండ శివారెడ్డి, నరేష్, మణికంఠ, కిరణ్, శ్రీధర్, ఆటో మల్లయ్యతో పాటు పలువురు పారుశుద్ధ్య కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

తుర్కయాంజాల్‌లో ఘనంగా హోలీ వేడుకలు

హోలీ సంబరాల్లో పాల్గొన్న చిలుక మధుసూదన్‌రెడ్డి తదితరులు

తుర్కయంజాల్, మార్చి 25 ప్రభాతవార్త : తుర్కయాంజల్ మున్సిపాలిటీ కమ్మగూడ 23వ వార్డు లక్ష్మీ నగర్ కాలనీలో సోమవారం హోలీ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి చిన్నా పెద్ద హోలీ వేడుకల్లో భాగంగా రంగులు పూసుకుని హోలీ సంబురాలు వైభవంగా జరుపుకున్నారు. మున్సిపల్‌లో యువకులు, చిన్నారులు, మహిళలు ఒక్కరిపై ఒకరు రంగులు చల్లుకుని ఘనంగా హోలీ సంబరాలు జరుపుకున్నారు. కాలనీ వాసులు పాల్గొన్నారు.

గౌడ సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా గొట్టిపర్తి శ్రీనివాస్‌గౌడ్

శ్రీనివాస్‌గౌడ్‌కు నియామకపు ఉత్తర్వులను అందజేస్తున్న లక్ష్మణ్‌రావు

మలక్‌పేట, మార్చి 25 ప్రభాతవార్త : గౌడ సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా గొట్టిపర్తి శ్రీనివాస్‌గౌడ్ నియమితులయ్యారు. రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు పల్లె లక్ష్మణ్‌రావుగౌడ్ నియామకపు ఉత్తర్వులను శ్రీనివాస్‌గౌడ్‌కు అందజేసారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ గౌడ కులస్తులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి సంక్షేమానికి కృషి చేస్తామన్నారు. గౌడ సంఘం నాయకులు తన పై విశ్వాసంతో అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నెరవేరుస్తామన్నారు. గౌడ సంఘం ఆశయ సాధన కోసం కృషి చేస్తామని, గౌడ సంఘాన్ని బలోపేతం చేస్తామన్నారు. తనకు అవకాశం కల్పించిన రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవాలయ పాలక మండలి చైర్మన్ నల్ల రఘుమారెడ్డి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో చేరిన రఘుమారెడ్డికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న దృశ్యం. (ప్రభాతవార్త, సైదాబాద్)

కులవృత్తులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి నాగలిని బహుకరిస్తున్న కృష్ణమాచారి

సైదాబాద్, మార్చి 25 ప్రభాతవార్త: తెలంగాణ విశ్వ బ్రాహ్మణ మనుమయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుంకోజు కృష్ణమాచారి ఆధ్వర్యంలో సంఘ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఆయన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. తమకు గ్రామాల్లో కర్రకోత మిషన్లకు అనుమతి ఇవ్వాలని, గుజరాతీయుల కర్రకోత మిషన్లతో వడ్రంగి పని నిషేధించాలని, కుమ్మరి, వడ్రంగి పనులు చేసుకునే దుకాణాలకు వంద శాతం ఉచిత కరెంటు ఇవ్వాలని, ప్రమాదాలకు గురైన కుమ్మరి, వడ్రంగి వృత్తి దారులను ప్రభుత్వం ఆదుకోవాలని, 25 పైసల వడ్డీకే రూ.5లక్షల నుంచి రూ.25 లక్షల వరకు ఋణ సదుపాయం కల్పించాలని, విశ్వబ్రాహ్మణ భీమా ఇన్సూరెన్స్ కల్పించాలని, గ్రామ పంచాయతీల అనుమతి ఉన్న కట్టె మిల్లులకు అవకాశం కల్పించాలని, 50 సంవత్సరాలు నిండిన కుమ్మరి, వడ్రంగి వారికి పెన్షన్ ఇవ్వాలని, విశ్వబ్రాహ్మణ కమ్మరి, వడ్రంగి కులానికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రిని కోరారు. తమ వినతులకు ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని, కుల వృత్తులకు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలియజేయడం జరిగిందని కృష్ణమాచారి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి, సంఘం గౌరవ అధ్యక్షుడు కుందారం గణేస్ చారి, ఎర్రవెల్లి బాలచారి, రాళ్లబండి విష్ణుచారి, తాటికొండ శ్రీరాములుచారి, సుంకోజు రమేష్‌చారి, మారోజు వెంకటేషం చారి, నెలకుర్తి చంద్రశేఖరాచారి, అశోక్‌చారి తదితరులు పాల్గొన్నారు.

వినాయక్‌నగర్‌లో ఘనంగా హోలి సంబురాలు

కాముడి దహన కార్యక్రమంలో సంక్షేమ సంఘం సభ్యులు..

నేరేడ్‌మెట్, మార్చి 25 ప్రభాతవార్త : మల్కాజిగిరి నియోజకవర్గ పరిధిలోని వినాయక్‌నగర్ డివిజన్‌లో హోలి సంబురాలను డివిజన్ ప్రజలు సంతోషంగా నిర్వహించుకున్నారు. డివిజన్ పరిధిలోని వినాయక్‌నగర్, ఈస్ట్ కాకతీయ నగర్, వెస్ట్ కాకతీయనగర్, వినోభ నగర్, సమతానగర్, శ్రీ సాయినగర్ తదితర కాలనీల్లో హోలి వేడుకలను జరుపుకున్నారు. శ్రీ సాయినగర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి కాముడి దహన కార్యక్రమం ఏర్పాటు చేసి, అంనతరం సంక్షేమ సంఘం సభ్యులు హోలి పండుగను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం అధ్యక్షులు మద్దెల వెంకన్నగౌడ్, కార్యదర్శి బుగ్గ ఉపేందర్, ఉపాధ్యక్షులు గ్యారల రమేష్, వెంకటేష్ చారి, ఆకుల ప్రభాకర్, సహాయ కార్యదర్శులు నరేంద్రచారి, శ్యామల వెంకటేష్, ధన్‌రాజ్, సోమేష్, ప్రచార కార్యదర్శులు రొయ్యల మహేష్, సాళ్ళ సత్యనారాయణ, కాలనీ వాసులు పాల్గొన్నారు.

కనుల పండువగా స్నాతకోత్సవ వేడుకలు

విద్యార్థినికి ఎడ్యుకేషన్ పట్టా, ప్రశంసాపత్రాన్ని అందజేస్తున్న ప్రిన్సిపాల్ బాబ్జి

సరూర్‌నగర్, మార్చి 25 ప్రభాతవార్త: మీర్‌పేట్ నారాయణ ఐఐటి ఓలంపియాడ్ పాఠశాలలో ఈ-కిడ్స్, ఈ-ఛాంప్స్ స్నాతకోత్సవ వేడుకలు కనుల పండువగా జరిగాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన డిజిఎం గోపాల్‌రెడ్డి, ఎజిఎం రవీంద్రబాబులు జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. స్నాతకోత్సవం సందర్భంగా ప్రిన్సిపాల్ బాబ్జి ఆధ్వర్యంలో విదార్థులకు మెడల్స్, ప్రశంసా పత్రాలను అందజేశారు. వేడుకల్లో భాగంగా విద్యార్థులు ప్రదర్శించి సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆర్‌అండ్‌హెడ్స్ మహేశ్వరి, మీనా, కో-ఆర్డినేటర్లు వాణి, స్వప్న, ఈ-ఛాంప్స్ వైస్ ప్రిన్సిపాల్ ధరణి, ఈ కిడ్స్ వైస్ ప్రిన్సిపాల్ ధనలక్ష్మి, అకాడమిక్ డీన్ రాజేందర్, ఎఓ మాధవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

తెలంగాణా కుమ్మరి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్కాజ్‌గిరి దయానంద్ టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీగౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మధుయాష్కీకి మట్టి పాత్రలు అందజేస్తున్న దృశ్యం. సైదాబాద్, మార్చి 24 ప్రభాతవార్త:

నాచారం డివిజన్ బిజెపి ఇంచార్జిగా మల్లెల



మల్లెల నర్సింగ్ రావును సన్మానిస్తున్న బిజేపీ శ్రేణులు

నాచారం, మార్చి 25 ప్రభాతవార్త : నాచారం డివిజన్ బిజెపి ఇంచార్జి గా బిజేపి సీనియర్ నాయకులు, జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల నర్సింగ్‌రావు నియమితులయ్యారు. ఈ మేరకు బూత్ స్థాయి అధ్యక్షులు, శక్తి కేంద్రం ఇంచార్జిల సమావేశంలో మల్లెల నర్సింగ్‌రావును పార్టీ శ్రేణులు నియమించారు. దీంతో నూతన ఇంచార్జి మల్లెల నర్సింగ్‌రావుకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మల్లెల నర్సింగ్‌రావు మాట్లాడుతూ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి ఈటెల గెలుపు కోసం అందరం కలిసికట్టుగా పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ప్రకాష్, బిజెపి కార్యవర్గ సభ్యులు పద్మారెడ్డి, అధికార ప్రతినిధి గోపాల్ గౌడ్, కిసాన్ మోర్చ ఉపాధ్యక్షులు రాగిరి మోహన్ రెడ్డి, అనిత, నవీన్, చంద్రమౌళి, అశోక్, రాజి రెడ్డి, మంజుతో పాటు పలువురు పాల్గొన్నారు.

ఘనంగా కమ్మగూడ వెంకటేశ్వరస్వామి పంచమ వార్షిక బ్రహ్మోత్సవాలు



బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి తదితరులు

తుర్కయంజాల్, మార్చి 25 ప్రభాతవార్త : తుర్కయంజాల్ మున్సిపాలిటీ కమ్మగూడ శివాజీనగర్‌లో జరుగుతున్న శ్రీ వెంకటేశ్వరస్వామి పంచమ వార్షిక బ్రహ్మోత్సవాలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఇబ్రహింపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, టీపీసీసీ సబ్యులు, కౌన్సిలర్ కాకుమాను సునీల్, తుర్కయంజాల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కౌన్సిలర్ కొత్తకుర్మా మంగమ్మశివకుమార్, కౌన్సిలర్లు, నాయకులతో కలిసి వారు శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయ బ్రహ్మోత్సవాలకు హాజరై పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు నక్కా శివలింగంగౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సామా భీమిరెడ్డి, కుంట గోపాల్‌రెడ్డి, నారని శేఖర్‌గౌడ్, పంగేటి గోపాల్‌రెడ్డి, 23వ వార్డు అధ్యక్షుడు ఎం.రాజునాయక్, బోరోనాయక్, రామునాయక్, అశోక్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి బ్రహ్మోత్సవాలు



ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, మాజీ కార్పొరేటర్ జోష్ణ తదితరులు

ఉప్పల్, మార్చి 25 ప్రభాతవార్త : శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి దేవస్థాన వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి ఉత్సవాల్లో భాగంగా సోమవారం నిర్వహించిన కళ్యాణోత్సవ వేడుకలకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, గంధం జోష్ణ నాగేశ్వరరావు తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ శ్రీ సత్యనారాయణ స్వామి ఆలయం అభివృదికి తగు చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు. ఆలయంలో ఉత్సవాలు విజయవంతంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి అధ్యక్షుడు కోట్ల నర్సింహారెడ్డి, ఆలయ కార్యనిర్వాహణ అధికారి సత్య చంద్రారెడ్డి, బిఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, కొప్పు నర్సింగ్‌రావు, సురం శంకర్, చాంద్‌పాషా, శంకర్, రాజు, వెంకట్‌రెడ్డి, ప్రశాంత్‌గౌడ్, కుర్నా లక్ష్మిబాయి, అనంద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

తైక్వాండో పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతుల ప్రధానం

నేరేడ్‌మెట్, మార్చి 25 ప్రభాతవార్త : తైక్వాండో అకాడమీ ఛాంపియన్ షిప్ ఆటలపోటీలను నారాయణగూడ మార్వెల్ కన్వెన్షన్‌లో నిర్వహించడం జరిగిందని కోచ్ జగదీష్ బాబు, మహిళా కోచ్ కీర్తి దేవేందర్‌లు పేర్కొన్నారు. ఇందులో మొదటి బహుమతిగా 6 గోల్డ్ మెడల్స్, 2వ బహుమతిగా 3 సిల్వర్ మెడల్స్, 8 కాపర్ మెడల్స్‌ను గెలుపొందిన విద్యార్థులకు అందించడం జరిగిందన్నారు. ఈ పోటీల్లో పాల్గొని విజయం సాధించిన విద్యార్థులకు ఓల్డ్ నేరేడ్‌మెట్‌లోని అంబేద్కర్ భవన్‌లో గోల్డ్ మెడల్స్‌ను ప్రధానం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ భవన్ అధ్యక్షులు పి.ఎస్ శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు ఎలిమెల జ్ఞానేశ్వర్, పర్వ శ్రీనివాస్, మద్దెల సుధాకర్, గంగాధరి క్రిష్ణ విద్యార్థులు పాల్గొన్నారు.

మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందులు

విందులో పాల్గొన్న ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ, హఫీజ్ ముజఫర్ తదితరులు

మలక్‌పేట, మార్చి 25 ప్రభాతవార్త : మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందులు నిలుస్తాయని ఎంఐఎం శాసనసభ పక్ష నేత, చాంద్రాయన్‌గుట్ట ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ పేర్కొన్నారు. ఎంఐఎం సీనియర్ నాయకుడు, ప్రముఖ సంఘ సేవకులు హఫీజ్ ముజఫర్ పర్యవేక్షణలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలు కలిసిమెలిసి వాలను శాంతియుత వాతావరణంలో ప్రశాంతంగా జరుపుకోవాలని న్నారు పండుగలు సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతి రూపాలన్నారు. హఫీజ్ ముజాఫర్ మాట్లాడుతూ అధ్యాత్మిక భావనలతో మానసిక ప్రశాంతత చేకూరుతుందన్నారు.

పారిశుద్ధ కార్మికులతో ఉప్పల హోలీ సంబరాలు



కార్మికుల మధ్య సంబరాలు జరుపుకుంటున్న ఉప్పల శ్రీనివాస్‌గుప్తా

ఎల్.బి.నగర్, మార్చి 25 ప్రభాతవార్త: హోలీ పండుగను పురస్కరించుకొని నాగోల్‌లోని అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్‌గుప్త నివాసం దగ్గర జిహెచ్ఎంసి కార్మికులతో హోళీ పండుగ జరుపుకున్నారు. ఈ సందర్భంగా కార్మికులకు కానుకలు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్య జీవనంలోని కష్టాలను కాసేపు మరిచి, వయోభేదం లేకుండా అన్ని వర్గాల ప్రజలు కలిసిమెలిసి ఆనందొత్సాహాల మధ్య రంగులతో జరుపుకునే ప్రకృతి పండుగ హోలీ అని అన్నారు.

హోళీ పండుగ సందర్భంగా ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి నివాసం వద్ద హోళీ సంబరాల కార్యక్రమంలో పాల్గొన్న మల్కాజిగిరి పార్లమెంట్ ఏంపి భారస అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి తదితరులు (ఎల్.బి.నగర్, ప్రభాతవార్త)